
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 19, ఫిబ్రవరి 2024 16 పేజీలు

## మంత్రి పొంగులేటి ఇంట ఘనంగా రిసెప్షన్ వేడుకలు

- కల్లూరులో నలుగురు మంత్రుల సందడి
- ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు
- 70 ఎకరాల విస్తీర్ణంలో రిసెప్షన్, విందు ఏర్పాట్లు



14వ పేజీలో...



# ఐటిడిఏలకు పూర్వవైభవం

**విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలి**

- గిరిజనులకు అన్ని రకాల వైద్యసదుపాయాలను కల్పించాలి
- ఆయిల్‌ఫామ్ సాగు చేసుకోవడానికి ఆర్థికపరమైన వెసులుబాటు కల్పిస్తాం
- భద్రాచలంలోని గోదావరి కరకట్టను పెంచడానికి కృషి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- మ్యాక్స్ సంస్థ ద్వారా అన్ని రకాల వసతులు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళిక .. మంత్రి కోమటిరెడ్డి
- గిరిజన సంక్షేమానికి సేవ చేసే అవకాశం కల్పించడం శుభసూచికం .. మంత్రి తుమ్మల

భద్రాచలం, ప్రభాతవార్త : గిరిజన కుటుంబాలకు మేలు జరిగే విధంగా విద్యా, వైద్యం, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఆదివారం భద్రాచలం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఐటిడిఏ పాలకవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ముఖ్యంగా గిరిజన గ్రామాలలో నివసించే ఆదివాసీ గిరిజనులకు గిరిజన పిల్లలకు విద్యా, వైద్యం, ఉపాధికి బాటలు వేసే విధంగా ఐటిడిఏ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఐటిడిఏ పరిధిలో గిరిజన జీవన స్థితిగతులు మెరుగుపడాలంటే విద్య అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.

వివరాలు 8లో..




## హిడ్మా ఇలాకా పువ్వర్తిలో బేష్ క్యాంపు



16వ పేజీలో...

- నల్లబై ఏళ్ల తర్వాత ఎగిరిన జాతీయ జెండా
- హిడ్మా తల్లితో మాట్లాడిన సుక్మా ఎస్‌పి కిరణ్ చౌహాన్
- భద్రతా బలగాలను చూసి అడవిబాట పట్టిన గ్రామస్తులు

# అవినీతి పారుదల



ప్రభాతవార్త ప్రతినిధి-ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లా సాగునీటి అవసరాలకోసం గత పాలకులు చేసిన ప్రయోగాలు కొంపముంచుతున్నాయి. గరిష్ఠంగా 4లక్షల ఎకరాల అదనపు ఆయకట్టు అంటూ కథలు చెప్పి.,రూ.9450.904కోట్ల ప్రజాధనాన్ని గోదాట్లో కలిపేశారు. ఇంకెంత నాశనం అవుతుందో ఇప్పుడే చెప్పలేం. దుమ్ముగూడెం పాయింట్ నుంచి నదీజలాలను డ్రా చేయడానికి దశాబ్దాల కాలంగా సాగుతున్న మహాయజ్ఞం సార్థకం కాకపోగా.,కోట్ల నిధులు ఆవిరైపోతున్నాయి. ఈ దగాకోర్ పథకాలకు.,ఈ దాష్టీకాలకూ.,19 ఏళ్ళు నిండాయి. 2005లో మొదలైన అక్కరకు రాని ఎత్తిపోతల ప్రాజెక్ట్‌లు సర్కార్ ఖజానాకి పెను భారంగా మారాయి. ఈ భ్రష్టత్వపు పోకడల పూర్వాపరాలిలా ఉన్నాయి. అదేంటో చర్చిద్దాం.

వివరాలు 2లో..

- రాజీవ్‌సాగర్ రద్దుకు ముందే సీతారామాలిఫ్ట్ పనులు
- రూ.9450కోట్ల ప్రజాధనం గోదారిపాలు
- రెండు దవాఖ్దాలుగా ఉమ్మడి ఖమ్మంకి ద్రోహం
- ఇంకెంత డబ్బు వృధా అవుతుందో
- కొంపముంచిన "రీడిజైన్లు"
- నాటి కాంగ్రెస్ ప్రభుత్వానికీ ఈ పాపంలో వాటా
- సీతారామాలిఫ్ట్‌తో కొత్తగా ఒనగూరేది ఏమున్నది

# అవినీతి పారుదల

మొదటి పేజీ తరువాయి

## రీ డిజైన్లే ఉమ్మడి ఖమ్మం కొంప ముంచాయి :

ఈ మాట అన్నది మేము కాదు. సాక్షాత్తూ తెలంగాణా నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం నాడు అసెంబ్లీ వేదికగా చేసిన వ్యాఖ్య. తరచి చూడగా ఈ ఆరోపణలో విస్తృతార్ధం కనిపిస్తుంది. ఎలాగో పరిశీలిద్దాం. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2005లో దుమ్ముగూడెం పాయింట్ నుంచి రాజీవ్‌సాగర్-వేలేరుపాడు మండలం రుద్రంకోట గోదావరీ తీరం నుంచి ఇందిరాసాగర్ ఎత్తిపోతల పధకాలకు మంజూరీలు వచ్చాయి. జిఓ ఎంఎస్ నెంబర్:249/30.12.2005 ద్వారా రాజీవ్‌సాగర్‌కి రూ.1681 కోట్లు.,ఇందిరాసాగర్ ఎత్తిపోతలకు రూ.1824 కోట్లు కేటాయించి, ఆలస్యం లేకుండా పనులు మొదలెట్టారు. నాటి ఉమ్మడి రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు ప్రధానంగాను.. కృష్ణా,పశ్చిమగోదావరి జిల్లాల్లో పాక్షిక సాగునీటి అవసరాలకూ ఈ రెండు లిఫ్టులను ఉద్దేశించారు. రెంటిమీదా కలిపి 102 క్యూమెక్స్ నీటిని గోదావరి నుంచి తీసుకుని మొత్తం 4లక్షల ఎకరాలకు జీవం పోసేలా రూపొందించారు. మొదట్లో అక్కడా ఇక్కడా పనుల వేగం చూస్తే అబ్బో ఇంకేముంది భూతలస్వర్గం ఖాయమనుకున్నాం. కాలం గిర్రున తిరిగింది. 2009 లో తిరిగి వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటికీ.,ప్రమాదంలో మరణించడంతో పరిస్థితులన్నీ తలకిందుల య్యాయి. రోశయ్య-కిరణ్‌కుమార్‌రెడ్డిల ప్రభుత్వాలు దాదాపు నాలుగేళ్ళున్నా., ఈ రెండు ప్రాజెక్టులూ వాళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించినవే అయినా., ముందుకు తీసుకువెళ్ళేందుకు ఇష్టపడలేదు. ఈ అనూహ్య పర్యవసానాలతో ఎత్తిపోతల పనుల ప్రగతి ఆనాటి కాంగ్రెస్‌లోనే కుంటుపడింది. రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన సంఘటనని ఈ సందర్భంగా గుర్తు చేయాలి. ఓరోజు క్యాబినేట్ సమావేశంలో వీటి ప్రస్తావన వచ్చింది. ప్రధానంగా ఇందిరాసాగర్ లిఫ్ట్ గురించి మాట్లాడుతున్నప్పుడు "రుద్రంకోట వద్ద గోదావరి ఈవలి తీరంవైపు వేసవిలో నీరు ఉండదని, తూర్పుతీరం కి మొత్తం చేరుకుంటుందని" నిపుణులు చెప్పారు. అంటే ఈ పాయింట్ వద్ద అన్నికాలాల్లో నీటిని మోటార్ల ద్వారా ఎత్తడం కుదరదని దాని అర్ధం. అందువల్ల నదీగర్భంలో "ఇన్‌టేక్‌వెల్ నిర్మాణ ప్రతిపాదన" ముందుకు వస్తే సిఎం రోశయ్యే స్వయంగా దీన్ని తిరస్కరించినట్లు అప్పట్లో ప్రముఖంగా వార్తలు వచ్చాయి. మరి తొలి అంచనాల సమయంలోనే నిపుణులు ఈ విషయాన్ని ఎందుకు మరిచారో అంతా గందరగోళం అదివేరే విషయం. ఇంతకూ చెప్పేదేమంటే ఈవిధంగా రెండు ఎత్తిపోతల పధకాలనూ రకరకాల కారణాలతో మంజూరు ఇచ్చిన ప్రభుత్వమే మూలన పెట్టింది. ఐతే వీళ్ళని కూడా అనుకోడానికి లేదు. ఇద్దరు ముఖ్యమంత్రుల కాలమంతా ప్రత్యేక రాష్ట్ర పోరాటాల సంఘర్షణలతోనే అస్థిత్వంలేకుండా నడిచింది. అందువల్ల ఎత్తిపోతల పధకాలు గంగలో కలిశాయి.

## తెలంగాణా వచ్చాక పరిస్థితులు మరింత దిగజారాయి

తెలంగాణా ఏర్పడి కెసిఆర్ సర్కార్ వచ్చాక పరిస్థితులు మరింత దిగజారాయి. ఇందిరాసాగర్ లిఫ్టింగ్ పాయింట్ ఆంధ్రాలోకి వెళ్ళిపోయిందని దాన్నీ.,రాజీవ్‌సాగర్‌ని మరింత మెరుగులుదిద్దాలని దీన్నీ.,రకరకాల మార్పులు చేసేసి డిజైన్లు మార్చిపారేసి.,జీఓ ఎంఎస్ నెంబర్:1/అండ్ సిఎడి(ప్రాజెక్ట్-3)తేది:09.02.2017 ద్వారా రాజీవ్‌సాగర్-రుద్రంకోట ఎత్తిపోతల పధకాలను ఎబాలిష్ చేసేపారేసి, దీనికి సీతారామాలిఫ్ట్‌ఇరిగేషన్ ప్రాజెక్ట్ అనే మరో నామకరణం చేసి, మళ్ళీ కొత్తగా రూ.13384కోట్ల మంజూరు ఇచ్చారు. దీన్ని రూ.23వేల కోట్లకు తీసుకువెళ్ళినట్లు రాష్ట్ర ఆర్ధికమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఈ మధ్యన వెల్లడించారు. సరే దీన్ని కాస్త పక్కన పెడితే.,పైరెండు ఎత్తిపోతల పధకాలను కెసిఆర్ సర్కార్ రద్దుచేసే నాటికి.,ఆ రెంటిపైన పెట్టిన ఖర్చుని చూద్దాం. దుమ్ముగూడెం లిఫ్ట్‌మీద రూ.886.59కోట్లు, రుద్రంకోట ప్రాజెక్ట్‌పై రూ.1064.314 కోట్లు మొత్తంమీద రూ.1950.904కోట్లన్నమాట. పోనీ ఈ డబ్బుతో ఎంతవరకైతే పనులు పూర్తయ్యాయో వాటిని కొనసాగించేందుకు సీతారామాలిఫ్ట్‌లో ప్రొవిజన్ ఉన్నదా అంటే అదేమీ లేదు. అంటే పైరెండు ఎత్తిపోతలకు చేసిన రూ.1950కోట్ల ప్రజాధనమంతా గోదాట్లో పోసినట్లే కదా. ఆ తరువాత కెసిఆర్ సర్కార్ ముందుకు తెచ్చిన సీతారామాలిఫ్ట్ కి మంజూరు చేసిన రూ.13384 కోట్లలో ఇప్పటిదాకా రూ.7500 కోట్లు ఖర్చయిపోయినట్లు ప్రస్తుత ప్రభుత్వమే అధికారికంగా ప్రకటిస్తూ, ఇంతదాకా దీనివల్ల చుక్కసాగునీరు రాలేదని పెదవి విరిచింది కదా. అంటే పాత రుద్రంకోట-రాజీవ్‌సాగర్ ఖర్చు.,తాజా సీతారామా ఎక్స్‌పెండేచర్ మొత్తం కలిపితే ఈరోజుదాకా రూ.9450కోట్లు ఆవిరైపోయినట్లే కదా. పోనీ ఇంత చేసినా ఒక దారికి వచ్చిందా అంటే అబ్బే అదేమీలేదు. ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. ఇంతకీ చెప్పేదేమంటే ఖమ్మం-భద్రాద్రిజిల్లాల ఇరిగేషన్ ప్రాజెక్టులు పిచ్చోడి చేతిలో రాయి మాదిరి గా తయారయింది. రూ.23వేల కోట్లు వెచ్చించారని ఆర్ధికమంత్రి భట్టి పిడుగులాంటి విషయం చెప్పారు. మరి అదేంటో తెలియదు. ఈ ప్రాజెక్ట్‌మీద ప్రస్తుత సర్కార్‌కి మంచి అభిప్రాయం లేదు. ఇప్పటిదాకా జరిగిన ఖర్చులపై సమగ్ర విచారణ జరిపిస్తామని మంత్రి ఉత్తమ్ నర్మగర్భంగా చెప్పారు అసెంబ్లీలో. మరి ఈ పోస్టుమార్టంలు పూర్తయి, ఇంకా ఎంత డబ్బు మంజూరు ఇవ్వాలో ఒక నిర్ణయానికి వచ్చి, అటు పిమ్మట ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దీనికి ఉదారంగా మంజూరీలు ఇస్తుందో లేదో.,కాలమే సమాధానం చెప్పాలి. ఇలా అడుగడుగునా ఉమ్మడి ఖమ్మం జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు ఎప్పుడూ దరిద్రమే. ఇంకో గమ్మత్తేంటో తెలుసునా.,రుద్రంకోట-రాజీవ్‌సాగర్ ఎత్తిపోతల పధకాలను అధికారికంగా రద్దు చేయడానికి ఏడాదికి ముందే "సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ పనులకు" కెసిఆర్ పునాదిరాళ్ళు వేశారు. ఈ అంశంమీద రేపటి సంచికలో సవివరంగా అందించడం జరుగుతుంది. దీన్నిబట్టి చూస్తే ఏం అర్ధమవుతున్నది. ఇంతటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులపై పాలకులకు ఎంతటి గౌరవం ఉన్నదో తెలియట్లే.

# నగదు,బంగారం చోరీ

కామేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: కామేపల్లి మండలం పొన్నెకల్లు కు చెందిన సవిటి మల్లేష్ బంధువుల ఇంట్లో వివాహం నిమిత్తం 10రోజుల క్రితం పాలేరు వెళ్ళారు. గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాలను పగులగొట్టి బీరువాలో దాచిన బంగారం, నగదును ఆదివారం దొంగలించారు. అందుకు సంబంధించిన వివరములు. బాధిత కుటుంబీకుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. ఉదయం మల్లేష్ తల్లి ఇంటి తాళం పగలగొట్టి ఉండడాన్ని గమనించి కుమారుడికి సమాచారం ఇచ్చింది. దీంతో మల్లేష్ ఇంటికి వచ్చి బీరువాని పరిశీలించగా నగదు, బంగారం అపహరణకు గురైనట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసును విచారిస్తున్నారు.

# భద్రాచలం - కొవ్వూరు రైల్వేలైన్ మంజూరు

**- పాండురంగాచార్యులును సన్మానించిన బ్రాహ్మణ సంఘం నాయకులు**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:** భద్రాచలం రోడ్ కొవ్వూరు లైన్‌మంజూరై పనులు మొదలు పెడుతున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రధానమంత్రి మోడీకి, రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌లకు సాధన కమిటీ అధ్యక్షుడు కొదమసింహ పండురంగాచార్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం జరగిన సమావేశంలో ఏప్రిల్ ఒకటి నాడు శంకుస్థాపన జరగనున్న ఈ రైల్వే లైన్ కోసం 1984 సంవత్సరం నుంచి భద్రాచలం రోడ్ నుంచి రైలు వేయాలని, తద్వారా గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రస్తుతం వైజాగ్ నుంచి హైదరాబాద్‌కు ఎన్ని వందల కిలోమీటర్లు నిడివి ఉండగా ఆ దూరం 150 కిలోమీటర్లు తగ్గి ఆ లైన్ వల్ల కేవలం 650 కిలోమీటర్లు వీలవుతుందని, అంతేకాకుండా గిరిజన ప్రాంతం అయినటువంటి ఖమ్మం, కొత్తగూడెం, పశ్చిమగోదావరి జిల్లా గిరిజన ప్రాంతం అంతా కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని అన్నారు. దీంతో పాటు దక్షిణ భారత అయోధ్య భద్రాచలం వచ్చే యాత్రికులకు సులభతరం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలరాజు సత్యనారాయణ, సలిగంటి శ్రీనివాస్, బానోత్ ధర్మ, గోపాలరావు, భయం ఈశ్వరయ్య, హనుమంతరావు, పవన్ కల్యాణ్, కల్లూరి కష్ణలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కొదమసింహం పాండురంగాచార్యులును సన్మానించారు. బ్రాహ్మణ సంఘం నాయకులు ముర్తేశ్వర శర్మ, కుమార్ శర్మ, నాగేందర్, సత్యనారాయణ, శ్రీనివాస్, మోహన్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# జక్కంపూడిని పరామర్శించిన తుమ్మల యుగంధర్



**తల్లాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఆదివారం మండల పరిధిలోని బిల్లుపాడుకు చెందిన కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురి కాగా విషయం తెలుసుకుని ఆయన గృహానికి వెళ్ళి పరామర్శించారు. ఆయన వెంట జక్కంపూడి కిషోర్ పాల్గొన్నారు.

# జాతరలా పొంగులేటి ఇంట వేడుక



**కల్లూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** కల్లూరు ఎన్ఎస్‌పి క్రాస్ రోడ్‌లో తిరువూరు రహదారిలో ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుని ప్రసాదరెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుక జాతరల కొనసాగింది. ఈ వేడుకకు ఉమ్మడి రాష్ట్ర ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిధులగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకకు రెండు రాష్ట్రాల నలు మూలల నుంచి సుమారుగా రెండు లక్షల మంది పాల్గొన్నట్లు అంచనా. 11 స్టాళ్ళలో ఏర్పాటు చేసిన భోజనాలు రుచికరంగా ఉండటం, అదే విధంగా విఐపి గ్యాలరీలో పలు రకాల వంటలు రుచికరంగా ఉన్నట్లు అతిధులు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఈ వివాహ రిసెప్షన్ వేడుక జరిగింది. ఖమ్మం సిపి, కల్లూరు ఏసిపి వారి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన శాంతి భద్రతలను ఏర్పాటు చేశారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రమశిక్షణ పద్దతిలో ఏర్పాటు చేశారు. ఉదయం గం. 10.00ల నుండి సాయంత్రం 6 గంటల వరకు రహదారులన్నీ రద్దీగా మారాయి. అన్ని వాహనాలు పొంగులేటి వారి వివాహ రిసెప్షన్‌కు ఒకేసారి బయలుదేరడంతో రహదారులన్నీ రద్దీగా మారాయి. సినిమా సెట్టింగులు వాటర్ సెట్టింగ్‌లు వేదిక ఆకర్షణగా నిలిచాయి. ఈ రిసెప్షన్ వేడుక జాతరలను మించి జరిగిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. స్థానికంగా ప్రజలలో నిలిచి ఉండేలా ఈ కార్యక్రమం జరిగిందని వారు చర్చించుకుంటున్నారు.





# రంగం బంజర్‌లో పిల్లలను ఎత్తుకెళ్ళే మహిళ కలకలం

**తల్లాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రంగం బంజర గ్రామంలో పిల్లలను ఎత్తుకెళ్ళే మహిళ సంచరిస్తుందనే వార్త రావడంతో గ్రామస్థులు వెంటపడ్డారు. రంగం బంజర్‌లో ఆదివారం రాత్రి గం. 8.00ల సమయంలో 60 సంవత్సరాలు వయసు కలిగిన మహిళ చింపిరి జుట్టుతో రోడ్డు ప్రక్కన ఉండగా గ్రామస్థులు వెంట పడటంతో పరుగెత్తుకుంటూ రాగా అదే సమయంలో ఎంపిటిసి వారిని వారిస్తుండగా మహిళ పరారు కావడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.



# వైరా విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో లారీ, రెండు కార్లు ఢీ



వైరా, ఫిబ్రవరి18,(ప్రభాతవార్త): వైరాలో సాయిబాబా గుడి దగ్గర సబ్‌స్టేషన్ సమీపంలో దగ్గరు కారులో ప్రయాణిస్తున్న టిఎస్ స్పెషల్ కమాండెంట్ డిఎస్‌పి ఎం.శ్రీనివాసరావుతో పాటు మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఖమ్మం వైపు నుంచి వెళుతున్న కారు తల్లాడ వైపు నుంచి వస్తున్న కారు ఢీకొట్టింది. అదే వేగంతో ముందు నుంచి వస్తున్న లారీని ఢీకొట్టడంతో ప్రమాదంలో సత్తుపల్లి గంగారం స్పెషల్ బెటాలియన్‌లో డిఎస్‌పిగా పనిచేస్తున్న ఎం.శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి. మరో కారులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి గాయాలు కావడంతో అంబులెన్స్‌లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. సంఘటనా స్థలానికి వైరా ఎస్సై చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. గాయపడ్డ వ్యక్తులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో తృటిలో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సంఘటనపై ఎస్సై భాగ్యరాజ్ కేసు నమోదు చేశారు.

# బోడేపూడి కళానిలయం వైద్యశిబిరం విజయవంతం

## 104 నెలలుగా వైద్యశిబిరం నిర్వహణ



వైరా, ఫిబ్రవరి18,(ప్రభాతవార్త): వైరా బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే వైద్యశిబిరాన్ని 104వ నెల విజయవంతంగా నిర్వహించారు. బోడేపూడి కళానిలయం వైద్యశిబిరం ద్వారా గత 104 నెలలుగా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను రూ.100లకు అందిస్తున్నారు. ఈ వైద్యశిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించారు. వైరా స్వాగత్ ఐ కేర్ వైద్య బృందం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.కంటి వైద్యనిపుణులు పెద్దప్రోలు మాధురి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చేయడం పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గుండె, శ్వాసకోశ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం వాలంటీర్లు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, అనుమలోజు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, కంభంపాటి సత్యనారాయణ, కోట ప్రేమ్‌కుమార్, పుప్పాల నాగరాజు, పాసంగులపాటి చలపతిరావు, మాదినేని ఉదయ్, తాటి కృష్ణకుమారి, రేగళ్ళ రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో గంజాయి పట్టివేత

**-నిందితుల నుంచి 12.200కేజీల గంజాయి స్వాధీనం**
**-పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు**
**-స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.3లక్షలు**



ఇల్లెందు, (ప్రభాతవార్త): ఇల్లెందు పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడటంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారి వద్ద గంజాయి పట్టుబడిందని ఇల్లెందు సీఐ కరుణాకర్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు గంజాయిని ఇద్దరు వ్యక్తులు ఈ గంజాయిని సరఫరా చేస్తున్నారన్నారని తెలిపారు. పట్టుబడ్డ ఒరిస్సాకు చెందిన గణేశ్ పూజారి, సత్యభాజీలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరు వ్యక్తుల నుంచి 12.200కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని దీని విలువ రూ.3లక్షల వరకు ఉంటుందన్నారు. ప్రభుత్వం నిషేధించిన గంజాయిని సరఫరా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు: సీఎస్



(ప్రభాతవార్త- బాలసముద్రం): మేడారంలో ఈ నెల 21వ తేది నుంచి ప్రారంభమయ్యే సమ్మక్క సారలమ్మ జాతరకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నాట్లు, రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. జాతర నిర్వాహణ ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో శనివారం ఆమె సచివాలయం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ జాతరలో దాదాపు 4800 సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 6000 బస్సులను మేడారానికి నడుపుతున్నామన్నారు. దాదాపు 9000 మంది బస్సు డ్రైవర్లను నియమించాం. జాతరలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వాహణకు 4000 మంది కార్మికులను నియమించాం. 5600 మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు నిర్వాహణకు వెయ్యి మందిని నియమించాం. గద్దెల దర్శనానికి క్యూ-లైన్ల ఏర్పాటు పూర్తయింది. జాతరలో కల్తీ ఆహార పదార్థాలను నిరోధించడానికి ఫుడ్ చెకింగ్ ఇన్‌స్పెక్టర్లనూ నియమించాం. కమాండ్ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణకు ఐదుగురు ఐఏఎస్ అధికారులను నియమిస్తున్నాం అని తెలిపారు. టెలికాన్ఫరెన్స్‌లో డిజీపీ గుప్తా, ఎండోమెంట్స్, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, ముఖ్య కార్యదర్శులు శ్రీనివాసరాజు, సందీప్‌కుమార్, సుల్తానియా, రిజ్వీ, వాణీప్రసాద్, నాగిరెడ్డి, రాహుల్‌బొజ్జా, క్రిస్టినాజాడ్ చోంగ్తు శరత్, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త): బోదులబండ గ్రామంకు చెందిన పి.మనోహరి (22) అనే వివాహిత మహిళ ఆదివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మృతురాలు తనకు తాను ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందా లేక మరే ఇతర కారణాలతో నైనా మృతి చెందిందా అనే అనుమానాలను గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిసింది.

## వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు



జూలూరుపాడు, ఫిబ్రవరి 18 - (ప్రభాతవార్త): అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతపల్లి మండలం దంతలమామిడి గ్రామానికి చెందిన వంతెన వహదేవ్ అనే వ్యక్తి ఈ నెల 9వ తేదీ నుంచి తన స్వగ్రామం నుంచి బయల్దేరి సూరారం అటవి ప్లాంటేషన్‌లో పనులు చేయడానికి వచ్చాడు. తమ గ్రామస్తులైన రామకృష్ణ శ్రీరాములు, విజయ్‌కుమార్‌లతో కలిసి 10వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు సూరారం గ్రామానికి చేరుకున్నారు. అదే రోజు సాయంత్రం 6 గంటల సమయంలో ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయాడు. తెలియడం లేదని, ఫారెస్ట్ ప్లాంటేషన్ మేనేజర్ అయిన రాజేంద్రకుమార్ ఫిర్యాదు ఇవ్వడంతో ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా సరే 8712682041, 8712682042 నంబర్‌కు సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



తరిగొప్పుల, ఫిబ్రవరి18 (ప్రభాతవార్త): మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన ఇరుమల్ల కోటిలింగం అనే వ్యక్తి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నాడనే సమాచారంతో ఎస్ఐ అయ్యల శ్వేత శనివారం రాత్రి దాడి నిర్వహించారు. దాడిలో బెల్ట్‌షాపు నుంచి కింగ్‌ఫిషర్ లైట్‌బీర్లు ఆరు, స్ట్రాంగ్ బీర్లు ఏడు, ఫుల్‌బాటిల్స్ మూడు, క్వార్టర్ బాటిల్స్ 32 స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వాటి విలువ సుమారు రూ.8,590 ఉంటుందన్నారు. మద్యాన్ని సీజ్‌చేసి బెల్టుషాపు నిర్వాహకుడిపై కేసునమోదు చేశామని, గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.




## మీ కోసం మేమున్నాం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల ప్రభాతవార్త:



మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతి ఆదివారం అన్నదానం 118వ వారం కార్యక్రమంలో భాగంగా పరిటాల రామయ్య వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణతో మధ్యాహ్నం 12:30కు చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది. ఈ విధంగా పేదవారితో మన కార్యాలను పంచుకొనే సంప్రదాయం ఎంతో ఔన్నత్యంతో కూడుకున్నదని చైర్మన్ నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు పరిటాల వెంకట రమణ మాష్టారు, చలపతిరావు, శ్రీనివాసరావు, గణేష్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## దర్భా సంతలో ఎస్ఐ దారుణ హత్య

### -గొడ్డలితో చంపిన మావోయిస్టులు

చర్ల ప్రభాతవార్త:

ఛత్తీస్‌ఘడ్‌లో బీజాపూర్ జిల్లా దర్భా వారపు సంతలో పహరా కాస్తున్న ఇన్‌స్పెక్టర్ టిజొ రామ్ భూర్యాపై మావోయిస్టులు గొడ్డలితో దాడి చేసి హతమర్చారు. ఇతను ఛత్తీస్‌ఘఢ్‌లోని ఆర్మడ్ ఫోర్స్(సిఎఫ్) నాలుగవ బెటాలియన్ కమాండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అక్కడి బీజేపీ ప్రభుత్వంలో మావోయిస్టులు శాంతి చర్చలు అంటునే ఈ ఆఘాయిత్యానికి ఒడిగట్టారు. ఈ ఘటనను బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధృవీకరించారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనుహ్యస్పందన

సారపాక, ప్రభాతవార్త:



నేతాజీ హాస్పిటల్, సహస్ర చిల్డ్రన్స్ హాస్పిటల్ భద్రాచలం వారి సంయుక్త ఆధ్వర్యంలో సారపాక గ్రామంలోని పద్మావతి దయాగ్నస్టిక్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రగతి విద్యా సంస్థ చైర్మన్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి రిబ్బన్ కట్ చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సహస్ర హాస్పిటల్ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ వై.రాజశేఖర్ రెడ్డి, నేతాజీ హాస్పిటల్ ఛాతీ వైద్య నిపుణులు ఎస్.జగదీష్‌లు మాట్లాడుతూ.. సుమారు 200 మందికి అవసరమైన వారికి ఉచితంగా గుండెకు సంబంధించిన ఈసీజీ, హెచ్‌బీ శాతం రక్త పరిమాణ శాతం, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామని తెలిపారు. మేము ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి, విజయవంతం చేసినందుకు ప్రజలకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు నరసింహ రెడ్డి, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ప్రముఖులు నరసింహారెడ్డి, పత్తి వెంకటేశ్వర రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా నృసింహా దీక్ష విరమణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



కల్పవృక్ష నారసింహ స్వామివారి దివ్య సన్నిధిలో నృసింహ దీక్ష తీసుకున్న స్వాములకు దీక్ష విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వాములు, భక్తులతో ఆశ్రమం సందడిగా మారింది. నృసింహ నామంతో భక్తులు ఆనందంగా భజనలు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. దీక్ష అంటే మనిషిని సన్మార్గంలో నడిపించే సాధనమని, మనిషి మార్పుకి కారణం దీక్ష అని, అటువంటి మహా శక్తి కలిగిన నృసింహ దీక్షను ప్రతి సంవత్సరం కొన్ని వందల మంది స్వీకరిస్తూ ఉన్నారని, దీక్ష కాలంలో చివరి మూడు రోజులు ప్రతి రోజు లక్ష గోమయ పిడకలతో విశేషమైన హోమ ద్రవ్యాలతో నృసింహయాగం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే ఆదివారం గరుడ ముడితో భద్రగిరి ప్రదక్షిణ చేయడం జరిగిందని అన్నారు. దీక్ష తీసుకోవాలంటే భగవంతుని అనుగ్రహం ఉండాలని, కోటానుకోట్ల రూపాయలు ఉన్నా భగవంతుని అనుగ్రహం లేకపోతే ఏమీ చేయలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో నృసింహ దీక్షాపరులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్‌లో ఘనంగా జాతీయ పెన్షనర్స్ డే వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లో ఆదివారం తెలంగాణ రిటైర్డ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ యూనియన్ బూర్గంపహాడ్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగస్తులు కేసుపాక రాములు, వీర లింగయ్య, షబ్బీరున్నిసా బేగం, అనసూయలను ఘనంగా పూలమాలలతో శాలువాలతో సన్మానించి సత్కరించారు. బూర్గంపహాడ్ ఎస్‌బిఐ మేనేజర్ కె.ప్రద్యుమ్న, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఈ.జి.ఆర్. వెస్లీలను సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్బిఐ మేనేజర్ మాట్లాడుతూ.. రిటైర్డ్ ఉద్యోగస్తులకు, పెన్షన్ దారులకు కావలసిన లోన్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి బూర్గంపహాడ్ యూనిట్ అధ్యక్షులు మహమ్మద్ ఖాసిం అధ్యక్షతన వహించగా సంఘ ప్రధాన కార్యదర్శి కేసుపాక రాములు, సీనియర్ పాత్రికేయులు తోకల మోహన్‌రావు, సహ అధ్యక్షులు ఎం.జె.విల్సన్, బి.సువర్ణరత్నం, సిహెచ్.నాగేశ్వరరావు, వివిధ మండలాల యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ కాలేజ్‌లో ఫేర్వెల్ వేడుకలు

సారపాక ప్రభాతవార్త:

స్థానిక సారపాక బ్రిలియంట్ జూనియర్ కాలేజ్‌లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కూల్ స్థాయి నుంచి నేడు కాలేజ్ స్థాయికి ఎదిగానని, మా విద్యా సంస్థల నుంచి వెళ్లే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తమ తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ అధ్యాపక బృందం, బ్రిలియంట్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ తులసికి ఘన నివాళులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:




సిపిఎం కార్యకర్త, ఐద్వా నాయకురాలు కామ్రేడ్ బండారు తులసి 7వ వర్ధంతి సభ సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. తొలుత తులసి చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏ.జే.రమేష్‌లు పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్టీని మరింత విస్తృతంగా బలోపేతం చేయటమే నిజమైన నివాళి అని అన్నారు. పార్టీ బలహీన పడిన ప్రస్తుత పరిస్థితుల్లో నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు మరింత రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, కే.బ్రహ్మచారి, ఎంబీ నర్సారెడ్డి, సీనియర్ నాయకులు జి.ఎస్.శంకరరావు, బి.తిలక్, పట్టణ నాయకులు బండరు శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి నిజాయితీని నిరూపించుకున్న కృష్ణార్జునరావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



శనివారం ఒక నాలుగురు ఫోటోగ్రాఫర్లు ఫోటోషూట్ నిమిత్తం శ్రీ అభయాంజనేయ స్వామి పార్కు వద్దకు వచ్చి ఫోటో షూట్ చేసుకున్న అనంతరం రోడ్డు మీద తన కెమెరా బ్యాగ్ మర్చిపోయి వెళ్ళిపోవడం జరిగింది. ఆ యొక్క కెమెరాని భద్రపరిచిన గ్రీన్ భద్రాద్రి మాజీ అధ్యక్షుడు కామిశెట్టి కృష్ణార్జునరావు ఆదివారం వచ్చిన రంజిత్ అనే ఫోటోగ్రాఫర్‌కి గ్రీన్ భద్రాద్రి సభ్యుల సమక్షంలో కెమెరాను సదరు ఫోటోగ్రాఫర్‌కి అందజేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ రంజిత్ కృష్ణార్జునరావుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు బెల్లంకొండ రాంబాబు, కార్యదర్శి శ్రీరంగం సంపత్, కోశాధికారి విష్ణు, మొలకల సుబ్రహ్మణ్యం, బత్తుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎమ్మెల్యేను విస్మరించినట్లుగా సమావేశం జరగడం విడ్డూరం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::



స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును విస్మరించి నట్లుగా ఆదివారం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలకమండలి సమావేశం జరగడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు అకోజు సునీల్‌కుమార్ మండిపడ్డారు. భద్రాచలంలో జరిగిన ఐటిడిఏ పాలకమండలి సమావేశం స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అధ్యక్షతన సమావేశం జరగాలి కాని, అలాకాకుండా స్థానిక ఎమ్మెల్యేను అవమానించే విధంగా వేదిక మీదకు పిలవకుండా కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు వేదిక మీద ఉండి మాట్లాడడం స్థానిక ఎమ్మెల్యేను విస్మరించినట్లుగా స్పష్టంగా కనపడుతుందని దుయ్యబట్టారు. కావున ప్రజాపాలన అని చెప్పుకునే ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యేకు వేదిక పంచుకునే అవకాశం కూడా ఇవ్వలేదని, ప్రజాప్రతినిధులకు వేదిక మీద కూర్చునే అవకాశం ఇచ్చి స్థానిక సమస్యలపై అధ్యాయనం చేసే విధంగా ఉండాలని హితవు పలికారు. ఆదివారం జరిగిన పాలక మండలి సమావేశంలో భద్రాచలం ప్రాంత ప్రజలపై చర్చించకుండా కేవలం మొక్కుబడిగా కార్యక్రమం ఉందని విమర్శించారు.


# సకల అసమానతల నిర్మూలన కోసం అవిశ్రాంత కృషిసల్పిన డా.జయగోపాల్

## -సంస్మరణ సభలో సంఘాల నాయకులు



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

తరతరాలుగా భారతదేశంలో సృష్టించి కొనసాగిస్తున్న వర్ణ వ్యవస్థ పట్ల ఏర్పడిన సకల అసమానతలను రూపుమాపడం కోసం భారత నాస్తిక సమాజం వ్యవస్థాపక చైర్మన్ డా.జయగోపాల్ నిర్విరామ కృషి చేశాడని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా కేంద్రం భీమారం పెరియార్ భవన్ భారత్ నాస్తిక సమాజం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన డా.జిలకర శ్రీనివాస్, ఆల్ఇండియా ఓబీసీ చైర్మన్ సాయిని నరేందర్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి, హరికృష్ణ సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సమన్వయకర్త చార్వాక, హేతువాద సంఘం నాయకులు రమాదేవి, వేదాంత, భారత నాస్తిక సమాజం రాష్ట్ర కన్వీనర్ ఉప్పులేటి నరేష్ మూడ నమ్మకాల నిర్మూలన సంఘం అధ్యక్షుడు బైరి నరేష్ తదితర నాయకులు జయగోపాల్ సమాజహితం కోసం చేసిన త్యాగ పూరిత పోరాటాన్ని కొనసాగించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని వారు అన్నారు. రాబెర్ట్ గ్రీన్ ఇంగిర్ సాల్, చార్లెస్, బార్లె లాంటి అంతర్జాతీయ మానవ హక్కుల నేతలతో పాటు భారతదేశంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ పెరియార్ లాంటి మహనీయులను అధ్యాయనం చేసి వారి భావజాలాన్ని ఆయుధంగా చేసుకొని పోరాటం చేయడమే కాకుండా ఇంగ్లీష్, తెలుగులో ఎన్నో రచనలు చేసి, ఎన్నో సమావేశాల్లో ప్రసంఆలు చేసి ప్రజలను చైతన్యం చేయడంలో జయగోపాల్ కృషి చాలా గొప్పదని వారు అన్నారు. కుల వివక్ష, వర్ణ వివక్ష లింగవివక్షతతో పాటు మూఢనమ్మకాల నిర్మూలన, మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేసిన జయగోపాల్, భారతదేశంలో మూడనమ్మకాల నిర్మూలన చట్టం తీసుకురావాలని ఎంతో పోరాటం చేశారని తెలిపారు. భారత సమాజంలో జరుగుతున్న పోరాటాలకు మద్దతు పలుకుతూ, జరుగుతున్న దుష్ట సంఘటనలపై తీర్మానాలు చేశారు. డిల్లీలో జరుగుతున్న రైతాంగ పోరాటానికి మద్దతు తెలిపారు. కామారెడ్డిలో మహిళపై జరిగిన దాడిపై వరంగల్ జిల్లాలో మంత్రాల నెపంతో తల్లి కొడుకులను హత్యను, దన్వాడ చర్చిపై ఆర్ఎస్ఎస్ చేసిన మూఖ దాడిని భారత నాస్తిక సమాజం ఖండిస్తున్నట్లు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో భారత నాస్తిక సమాజం జాతీయ నాయకులు శ్యామల, రశీదు, జ్యోతికుమార్, రాష్ట్ర నాయకులు గుమ్మడిరాజుల సాంబయ్య గుత్తికొండ చక్రాధర్, పెండ్యాల సుమన్, జాబాలి, యాదగిరి, వివిధ సంఘాల నాయకులు, ఐతమ్ నగేష్, చాపర్తికుమార్గాడ్గే, పటేల్, వనజక్క, వెలుగు వసుతక్క, అరునక్క, రమాదేవి, అమ్మఒడి శ్రీనివాస్, సింగారపు అరుణ, స్వప్న, సంతోష్, అనిల్, రాసమల్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఐ మధుబాబును కలిసిన ఆళ్లపాడు మాజీ సర్పంచ్ మర్రి



బోనకల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండలానికి నూతనంగా విచ్చేసిన నూతన ఎస్ఐ మధుబాబును ఆళ్లపాడు మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడంలో, మండలాభివృద్ధికి తన సహకారం ఎల్లపుడూ ఉంటుందని తెలిపారు వారితో పాటు కేవిపిఎస్ నాయకులు ఏసుపోగు బాబు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కమిటీ ఎన్నిక

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ అంబేద్కర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మాడుగుల ఈవ్వరయ్య కొమురయ్య, అశోక్ పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించగా అంబేద్కర్ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా మాడుగుల భరత్, ప్రధాన కార్యదర్శిగా మాడుగుల నరేందర్, ఉపాధ్యక్షులుగా అజిత్, కోశాధికారిగా మాడుగుల వేణు, కార్యవర్గ సభ్యులుగా మాడుగుల రమేష్, దిలీప్, మాడుగుల బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నవీన్, వెల్తురు ప్రేమ రాజ్, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు


భీమదేవరపల్లి ప్రభాతవార్త:

ఢిల్లీలో చేస్తున్న రైతుల పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గం కో కన్వీనర్ చెప్యాల ప్రకాష్ కోరారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఎమ్మెస్ స్వామినాధన్ కమిషన్ సిఫార్సులకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, మోడీ ప్రభుత్వం రైతులపై దాహం కన్నా సాగిస్తుందని, దేశ ప్రజలు, రైతులు ఆగ్రహాన్ని చూడవలసి వస్తుందని హెచ్చరించారు. రైతుల తమ హక్కుల సాధన కోసం శాంతియుతంగా ఢిల్లీలో నిరసన దీక్ష చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం బాష్ప వాయువును ప్రయోగించడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై హుస్నాబాద్లో ఉదయం 10 గంటలకు రైతులతో పెద్ద ఎత్తున ర్యాలీ చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ కొమురయ్య, మైసయ్య తదితర రైతులు పాల్గొన్నారు.



## కిక్ బాక్సింగ్లో సత్తా చాటిన అమ్రినాను శాలువాతో సత్కరించిన రాజు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రానికి చెందిన ఎండీ.అమ్రీనా ఇంద్రనగర్లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఎండి.అమ్రిన ఢిల్లీలో జరిగిన జూనియర్ కిక్ బాక్సింగ్లో సత్తా చాటగా స్థానిక ఎంపీటీసీ మండల ఫోరం అధ్యక్షులు కాడారి రాజు కుటుంబ సభ్యులను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అమ్రినాను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ రాజు మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలో కష్ట పడటము నేర్చుకోవాలని, కష్టపడితే సాధించలేనిది ఎది లేదని అన్నారు. సెలక్ట్ అయినవారికి బ్యాంకక్ దేశంలో జరుగుతున్న క్రీడాలకు అమ్రీన ఎంపికైనట్టు కోచ్ సాంబశివరావు ఈ సందర్భంగా అన్నారని క్రీడాకరుని కుమారి అమ్రీనా ప్రపంచ దేశాలకు పోయి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎంపీటీసీ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మరణించిన గీతా కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### -తాడి కార్పొరేషన్ అధికారి పాముకుంట్ల రవీందర్ గౌడ్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎలకతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన గునిగంటి తిరుపతి గౌడ్ వృతి రీత్యా తాడిచెట్టు ఎక్కి కళ్ళు గీస్తూ ఉండగా కొద్ది రోజుల క్రితం మోకుజారి చెట్టుపై నుండి కిందపడి అక్కడికక్కడే మృతి చెందగా తాడి కార్పొరేషన్ అధికారి పాముకుంట్ల రవీందర్ గౌడ్కు, శంకర్యకు ధన్యవాదాలు తెలుపుతూ మరణించిన వారి కుటుంబానికి ఆర్థిక సహాయం రూ.25వేలు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ్ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం కమలాపూర్ మండల అధ్యక్షులు మార్క అశోక్ గౌడ్, అర్వపల్లి స్వరాజ్యం గౌడ్, దండేపల్లి సొసైటీ అధ్యక్షులు మంద సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారోత్సవంలో సుజాత



చింతకాని, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండల పరిధిలోని కొదుమూరు గ్రామంలో జ్యోతి ఫంక్షన్ హాల్లో ఆర్యవైశ్య సంఘ చింతకాని మండల కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహించారు. అధ్యక్షులుగా నాగుబండి వెంకట నారాయణ, ప్రధాన కార్యదర్శిగా చల్లా కృష్ణారావు, కోశాధికారిగా కొండా దుర్గా శంకర్, ఉపాధ్యక్షులు కార్యదర్శులు జాయింట్ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం కోశాధికారి పిసిసి కోశాధికారి కాల్వ సుజాత మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ సాధన కోసం ముఖ్యమంత్రి ఒప్పించి కార్పొరేషన్ సాధిస్తానని పేద వైశ్యులకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాన్ని వర్తింప చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవకివాసుదేవరావు, కొదుమూరు జగన్నాధం, కె.మృత్యుంజయరావు, నగర ఆర్యవైశ్య అధ్యక్షులు గొల్ల రాధాకృష్ణమూర్తి, మండల మాజీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, జువాజి వీరాంజనేయులు, ఖమ్మం సాయి నగర్, వాసవి క్లబ్ అధ్యక్షులు తేలుకుంట్ల ఓంకార్, తేలుకుంట్ల ధనుంజయ్రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు

ప్రభాతవార్త-కరీమాబాద్:

వరంగల్ నగరంలో ఆదివారం జరిగినటువంటి పలు వివాహాది వేడుకలకు హాజరై నూతన వధూవరులను, ఆశీర్వదించి,శుభాకాంక్షలు బిజెపి రాష్ట్ర నాయకులు,వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ తెలియజేశారు.

## మండల సమస్యలపై విన్నవించిన ఎంపీపీ భూక్యా సోనా



*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*

భద్రాచలం ఐటీడీఏ పాలకమండలి సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి లక్ష్మీదేవిపల్లి మండల సమస్యలను ఎంపీపీ భూక్యా సోనా విన్నవించారు. ఏజెన్సీ మండలంలోని రైతు సోదరులు నాలుగు తరాలుగా సాగుచేస్తున్న తమ స్వాధీనంలో ఉన్న వాటికి భూహక్కు పత్రాలు లేకపోవడంతో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారని, అంబసత్రం భూములకు, రెవెన్యూ భూములకు, లోతువాగు ప్రాంత భూముల గురించి, ఉమ్మడి రేగళ్ల పంచాయతీ పరిధిలోని రెవెన్యూ, పోడు భూముల గురించి మండలంలోని పోడు భూములకు త్వరగా భూహక్కు పత్రాలు ఇప్పించాలని కోరారు.

## పొంగులేటి ఇంట్లో వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు



*కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి, లక్ష్మిల కుమారుడు లోహిత్‌రెడ్డి వివాహ రిసెప్షన్ కల్లూరు నారాయణపురంలో ఆదివారం జరిగింది. ఈ వేడుకలో పాల్గొనేందుకు కొత్తగూడెం ఏరియా నుంచి ఐఎన్‌టీయూసీ నాయకులు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడిగా దారా నగేష్



*కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*

ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడిగా దారా నగేష్ ఎన్నికయ్యారు. ఆదివారం ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో జరిగిన కార్యక్రమంలో ఈ ఎన్నిక జరిగింది. 2024, 2025 రెండు సంవత్సరాలకు అధ్యక్షుడిగా ఆయనను ఎన్నుకున్నారు. వారికి రేపాక డి.మనోహర్ మద్దతు పలికారు. అట్టి అభ్యర్థిని మిట్టపల్లి పాండురంగారావు బలపర్చారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, కంభాపటి రమేష్, దారా రమేష్, చారుగుండ్ల శ్రీమన్నారాయణ, కొదుమూరి సత్యనారాయణ, వందనపు రామారావులు పాల్గొన్నారు.

## ఆత్మీయ వీడ్కోలు సన్మానం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*



ఆర్‌సీహెచ్‌పీలో గత కొన్ని సంవత్సరాలుగా సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి కార్పోరేట్‌కు బదిలీపై వెళ్తున్న పవన్‌కుమార్, మహేశ్వర్ పాండేను ఐఎన్టీయూసీ ఆర్సీఈహెచ్‌పీ పిట్ కమిటీ ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మానం చేశారు. హెచ్‌వోడీ కరీముల్లా, విశ్వేశ్వరరావు, పిట్ సెక్రటరీ పెగడ బిక్షపతి, కమల్ అహ్మద్, కేశవరెడ్డి, సమ్మయ్య, ఆర్.శ్రీను, రమేష్, నరసింహా, రాజేశ్వరరావు, చెరిపల్లి కుమార్:, క్రాంతి, సాంబశివరావు, శ్యాం, ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు గ్రేడ్ బెల్టు ప్రధానం



*కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కుంగ్‌ఫూ, కరాటే అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులకు గ్రేడింగ్ ప్రమోషన్ టెస్టును అకాడమీ చీఫ్ కోచ్ నిహారిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక క్రీడా మైదానంలో నిర్వహించడమైంది. పలు గ్రేడ్లలో శిక్షణ పూర్తి చేసుకున్న 10 మంది విద్యార్థులకు కరాటే పలు అంశాలలో పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనపర్చిన విద్యార్థులను ఎంపిక చేసి ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన మాజీ అంతర్జాతీయ కరాటే క్రీడాకారులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా సంఘాల కమిటీ ప్రతినిధి కాశీహుస్సేన్, జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇనిగాల మొగిలి, సీనియర్ మాస్టర్ ఆదినారాయణ, కే.శ్రీనివాస్‌లు విద్యార్థులకు గ్రేట్ బెల్టులు సర్టిఫికెట్లను అందించారు.

## ఇకనుంచి అయినా ఐటీడీఏ సమావేశాలు సకాలంలో జరపండి: ఎమ్మెల్యే



*కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*


ప్రతీ మూడు నెలలకు జరగాల్సిన పాలకమండల సమావేశాన్ని ఏళ్ల తరబడి జరపడం లేదని, ఇకనుంచి అయినా సమయానికి గిరిజన సమస్యల పరిష్కారం కోసం ఐటీడీఏ పాలకమండలి సమావేశాన్ని నిర్వహించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. ఆదివారం భద్రాచలం ఐటీడీఏలో నిర్వహించిన పాలకమండలి సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఐటీడీఏ పరిధిలోని అనేక ఏజెన్సీ మండలాల్లో సమస్యలు తిష్టవేసి ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. పోడు భూములకు పట్టాలిచ్చినప్పటికీ సాగు చేసుకునేందుకు బోరు బావులు వేసుకోవడానికి అటవీశాఖ అనుమతులు రావడం లేదని, దీనిపై ప్రభుత్వం పెద్దలు దృష్టి సారించాలని అన్నారు.

## గెలుపోటములను సమానంగా చూడాలి: డీఎస్పీ రెహమాన్



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*

గెలుపు, ఓటములను సమానంగా చూడాలని కొత్తగూడెం డీఎస్పీ షేకన అబ్దుల్ రెహమాన్ అన్నారు. ఎల్టా స్పెల్ విజార్డ్, డ్రామా విజేతలకు బహుమతులు అందించారు. కొత్తగూడెం క్లబ్‌లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ఎల్టా ఆధ్వర్యంలో స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు జరిగాయి. జిల్లాస్థాయిలో విజేతలైన విద్యార్థులకు డీఎస్పీ చేతుల మీదుగా బహుమతులు, మెమోంటోలు, ప్రశంసా పత్రాలు అందించారు. గ్లోబల్ భాష ఇంగ్లీష్ విజయాలకు బాట వేస్తుందని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యాధికారి సులోచనారాణి, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, శైలజ, అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.




## మాదిగల జోడో యాత్రను జయప్రదం చేయండి



*కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*

ఈ నెల 21న ప్రారంభం కానున్న మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనకై మాదిగల జోడో యాత్రను జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర తొలి ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనకై, మాదిగల పంతం, బీజేపీ అంతం అనే నినాదంతో ఈ నెల 21న హైదరాబాద్ అమీర్‌పేట్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న తొలి విడత మాదిగల జోడో యాత్రకు మాదిగలు, మేధావులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిరియా, బీమ్‌రాజ్, రాజేష్ కుమార్, సురేష్‌పాల్గొన్నారు.

## 'వ్యాపారంలో న్యాయశాస్త్రం - కార్పోరేట్‌లా ఎసెన్షియల్ పైపట్టు సాధిచండి' పుస్తకావిష్కరణ



*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం న్యాయవాది మహ్మద్ సాధిక్‌పాషా రచించిన 'వ్యాపారంలో న్యాయశాస్త్రం : కార్పోరేట్ లా ఎసెన్షియల్స్‌పై పట్టు సాధించడం" అనే పుసనతకాన్ని ఆయపు పన్ను శాఖ ప్రిన్సిపల్ కమిషనర్ డాక్టర్ సుధాకర్‌రావు, ప్రపంచ ప్రఖ్యాత హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ మహనమద్ మసూద్ అహ్మద్‌లు ఆవిష్కరించారు. ప్రశాస్ పబ్లికేషన్ హౌస్ ముంబై ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో అతిథులు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తక ఆవిష్కరణ అనంతరం స్టేటెంట్ అవార్డు సంస్థ రచయిత, మహ్మద్ సాధిక్ పాషాను పెన్స్ ఆప్ హానర్ అవార్డుతో సత్కరించింది. వ్యాపార రంగంలో రాణించాలని అనుకుంటున్న యువతకు మార్గదర్శకాలు ఈ పుస్తకం అందిస్తుందని, కార్పోరేట్ వ్యాపారం చట్టభద్దంగా ఏ విధంగా చేయాలి, వ్యాపారంలో వచ్చే సమస్యలను చట్టబద్దంగా ఎలా పరిష్కరించుకోవాలో అన్ని అంశాలను ఈ పుస్తకంలో పొందుపర్చడం జరిగిందని న్యాయవాది సాధిక్‌పాషా తెలిపారు.

## త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న దుర్గ

*కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*



రైటర్‌బస్తీలో ఉన్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. చిత్ర దర్శకుడు బొమ్మ హరిప్రసాద్. చేనేత ఫ్యామిలీకి సంబంధించినటువంటి ఒక యువకుడు తన జీవిత ఆశయాన్ని ఏ విధంగా నెరవేర్చుకున్నాడు అనే కథాంశంతో వస్తున్న చిత్రం 'దుర్గ' అని అన్నారు. ఈ చిత్రం యువతలో కొతనత ఉత్సాహాన్ని నింపుతుందని దర్శకుడు తెలియజేశారు.

## పక్షుల దాహార్తి తీరుస్తున్న మొక్కల రాజశేఖర్ అభినందనీయుడు





_లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:_ పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేస్తున్న మొక్కల రాజశేఖర్ జీవవైవిధ్యాన్ని కాపాడటానికి రైతు నేస్తం అయినటువంటి ఊరపిట్టలను పక్షులను కాపాడుకోవాలని, వన్యప్రాణులను కాపాడాలని విశేష కృషి చేస్తున్న ప్రకృతి హరిత దీక్ష, గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్ వ్యవస్థాపకుడు మొక్కల రాజశేఖర్‌ను అభినందించారు. మొక్కల రాజశేఖర్ అందించిన వరి ధాన్యపు కంకులు, తయారు చేసిన పిచ్చుక గూళ్లు నీటి కోసం మట్టి చిప్పలు, మొక్కలు ఫారెస్టు సెంట్రల్ పార్కులో పెట్టారు. ప్రతీ ఒక్కరూ ఈ విధంగా చేయాలని వాకర్స్ ను అందరినీ డీఎఫ్‌వో కిష్టాగౌడ్ కోరారు.

### బహుజనుల చైతన్యం కోసం ఒకరోజు శిక్షణా తరగతులు



_పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:_ బహుజన విజ్ఞాన వేదిక, బహుజన ఐక్యవేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం పాల్వంచ పట్టణం శ్రీ సిద్దార్ధ పాఠశాలలో మూల్ నివాసి కర్మచారీ కల్యాణ్ మహాసంఘ్ బహుజనులను చైతన్య పర్చేందుకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంకేఎం కేంద్ర కమిటీ మెంబర్ డాక్టర్ శేషగిరిరావు బహుజన విజ్ఞాన వేదిక కన్వీనర్ శనగ వెంకటేశ్వర్లు, బరగడి దేవదానం, నబీ సాహెబ్, పాల్వంచ డిగ్రీ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ రెంటాల వెంకటేశ్వర్లు, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీ రమణ, ఎన్‌డీ పార్టీ నిమ్మల రాంబాబు, శనగ రాంచందర్‌రావులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



_ఖానాపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త_ ఖానాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తక్కళ్ళపెల్లి కృష్ణ-పద్మ దంపతుల కూతురు వివాహానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను సాయిప్రసన్న మహేష్‌లను ఆశీర్వదించారు. అదేవిధంగా ధర్మరావుపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు కొనుకటి ప్రభాకర్ రెడ్డి-కవిత దంపతుల కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులు అక్షయ రెడ్డి అఖిల్ రెడ్డిలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్ర జగన్మోహన్ రెడ్డి, తోట శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పాలాయి శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాద్ రావు, దుగ్గొండి బండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, నాయకులు కమాలుద్దీన్, సుధన్, శ్యామ రవిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన పెద్దమ్మగుడి



_పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:_ మండలంలోని కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానంలో ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో రజినికుమారి, దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, గంధం వెంగళరావు, చింతా నాగరాజు, సంకా వెంకటరామారావులు భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు.

## రేపు నియోజకవర్గ వ్యాప్తంగా సేవాలాల్ జయంతి వేడుకలు

_చండ్రుగొండ, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:_ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో లంబాడీల ఆరాధ్య దైవం అయిన సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఈ నెల 20వ తేదీ మంగళవారం నిర్వహించేందుకుఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు చండ్రుగొండ మండల కేంద్రంలో భోగ్‌బండారో కార్యక్రమం జరుగుతుందని, నియోజకవర్గంలోని లంబాడ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు, లంబాడీ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### గ్రంథాలయం, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలి



_చండ్రుగొండ, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:_ మండల కేంద్రమైన చండ్రుగొండలో గ్రంథాలయంతో పాటు పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని గ్రంథాలయ సాధన సన్నాహక కమిటీ సమావేశాన్ని ఆదివారం స్థానిక రైతు వేదికలో నిర్వహించారు. రాయిరాజా అధ్యక్షతన జరిగిన సమావేశంలో పూర్వ విద్యార్థులు, గ్రామ యువత, అఖిలపక్ష రాజకీయ నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. చండ్రుగొండ మండల ప్రధాన కేంద్రం కావడంతో నిత్యం ప్రజలు వస్తువులు కొనుగోలు, అమ్మకానికి బ్యాంకులకు, ఇతర లావాదేవీలకు వచ్చినప్పుడు మహిళలకు మూత్రశాలలు లేక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారన్నారు ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రంథాలయం, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. కాంగ్రెస్, సీపీఎం, టీఆర్ఎస్, బీజేపీ, ప్రజా సంఘాల, మండల నాయకులు కొనకండ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ దారా వెంకటేశ్వరరావు, పెద్దిని వేణు, రాయిరాజా, వారాది సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, బోగి కృష్ణ, సంకా శంకర్, సీనియర్ జర్నలిస్టు ఎండి వాహెద్, విద్యావేద్ద ఖాజాహుస్సేన్‌లు పాల్గొన్నారు.

### భర్తను చంపిన భార్య కేసులో ఐదుగురు అరెస్టు

_దుగ్గొండి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త_ మైసంపల్లి గ్రామానికి చెందిన జెరిపోతుల రాజు హత్య కేసులో భార్య లక్ష్మితో పాటు మరో నలుగురిని అరెస్టు చేసినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం రాజు హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మైసంపల్లి గ్రామానికి చెందిన రాజు సమ్మక్క సారక్క పండుగను చేసుకునే క్రమంలో మృతుడు రాజు అధికంగా మద్యం సేవించి కుటుంబ సభ్యులపై అసభ్యంగా బూతు తిడుతూ వేధింపులకు గురి చేయడంతో భార్య లక్ష్మి చిన్న కుమారుడు సూర్య మాధవి అల్లుడు రాజేష్‌లు కలిసి వైర్ సహాయంతో ఉరివేశారని వెల్లడించారు. ఈ సందర్భంగా నిందితులు ఐదుగురు మైసంపల్లి బ్రిడ్జిపై నుండి వెళుతుండగా అరెస్టు చేసినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు.




### ఎన్‌పీఎల్ -I క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎస్పై



_పాల్వంచ, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:_ మున్సిపాలిటీ పరిధిలోని నవభారత్ వద్ద నవభారత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవభారత్ ప్రీమియర్ లీగ్ -1 క్రికెట్ పోటీలను పాల్వంచ పట్టణ ఎస్సై బాణాల రాము రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కొద్దిసేపు క్రికెట్ ఆడారు. క్రీడలు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని, మంచి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతాయని, అందరూ కూడా స్నేహభావంతో క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దినేష్, శశి, యాకేష్, హరి, నర్సి, క్రీడాకారులు బాల, చోటు, కౌశిక్, స్థానిక నాయకులు మాలోత్ కోటి, రాంబాబు, వీరన్న, సాధు శంకర్, వీరస్వామి, దాబా శంకర్, నవభారత్ ఆనంద్‌లు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి వారి వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న కొత్వాల

_పాల్వంచ, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:_



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు, కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ కల్లూరు నారాయణపురం గ్రామంలో ఆదివారం ఘనంగా జరిగింది. వివాహ రిసెప్షన్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్నతో పాటు పాల్వంచ పట్టణ, మండలాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనగాల అనంతరాములును పరామర్శించిన ఎంపీ నామా



_పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:_ గత 20 రోజుల నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న టీడీపీ రాష్ట్ర నాయకుడు కనగాల అనంత రాములు హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ఆరోగ్య మెరుగవుతున్నట్లు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల ద్వారా పరామర్శల ద్వారా తెలిసింది. ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వర రావు, తుమ్మల నాగేశ్వరరావు, కూనంనేని సాంబశివరావు, రాందాస్ నాయక్, సండ్ర వెంకటవీరయ్య, తాళ్లూరి జీవన్‌కుమార్‌లు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఎంపీ నామా నాగేశ్వరరావు హైదరాబాద్‌లోని కనగాల అనంతరాములు ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# ఐటిడిఏలకు పూర్వవైభవం



మొదటి పేజీ తరువాయి

రెసిడెన్సియల్ ఆశ్రమ ప్రభుత్వ పాఠశాలల్లో 10వ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఉన్నత చదువులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. ఇట్టి విషయమైన విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని, జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలని, ఇంటర్ నుండే ఉన్నత చదువులకు వెళ్ళని విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన గ్రామాలలో పోడు భూముల సమస్యలు అధికంగా ఉన్నందున 2005వ సంవత్సరం ఆగష్టు 9వ తారీఖున మూడున్నర లక్షల ఎకరాలకు సోనియాగాంధీ, అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఉన్న సమయంలో దివంగతులైన రాజశేఖర్‌రెడ్డి, సీఎం హాయంలో పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే ఆ రోజులలో పాఠశాలలు, హస్టల్స్‌ను స్వయంగా పర్యటించి వాటి సమస్యలన్నీ తెలుసుకుని చాలా వరకు అన్ని మౌళిక వసతులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. మారుమూల గిరిజన గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ల సమస్య, ఏఎన్ఎం అంబులెన్స్ సమస్య అధికంగా ఉన్నట్లు మా దృష్టికి వచ్చినందున ప్రస్తుతం రిమోట్ ఏరియా పీహెచ్‌సీలలో సరిపడే సిబ్బంది లేకపోతే లోకల్‌గా ఉన్న నిరుద్యోగ గిరిజన యువతి, యువకులకు కాంట్రాక్ట్ బేస్‌పై నియమించి గిరిజనులకు వైద్య సేవలు అందేవిధంగా చూడాలని, అలాగే 100 పడకల ఆసుపత్రి మొదలుకొని పీహెచ్‌సీలలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, 24 గంటలు పని చేసే విధంగా సంబంధిత వైద్యఅధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఐటిడిఏలు అభివృద్ధి చెందడానికి అన్ని విధాల చర్యలు చేపడతామని ముఖ్యంగా గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పండ్ల తోటల పెంపకం కొరకు ప్రతి మండలంలో ఫ్రూట్ ప్లానిషన్స్ విరివిగా చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, గిరిజన రైతులకు అధిక శాతంలో నిధులు ఇచ్చి ఆయిల్‌ఫామ్ సాగు చేసుకోవడానికి ఆర్థికపరమైన వెసులుబాటు కల్పిస్తామని, ఆ దిశగా గిరిజన రైతుల కొరకు జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు అధికారి దృష్టి సారించాలని, అలాగే గిరిజన రైతులకు భూ సమస్యలు ఎక్కడ ఉన్న వాటిని పరిష్కరించే భూ పంపిణీ చేసి వ్యవసాయం అభివృద్ధికి పాటుపడతామని ఆయన అన్నారు. ఇందిరా జలప్రభ కార్యక్రమంలో గిరిజన రైతులకు సబ్సిడీపై కరెంటు మోటార్లు భూములు అభివృద్ధి చేయడం జరిగిందని, మరలా ఆ పథకాన్ని పునఃప్రారంభించడానికి వాటిని సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసే పంపిస్తే త్వరలో ఇందిరా జల ప్రభ పథకాన్ని ప్రారంభిస్తామని ఆయన అన్నారు. అలాగే గిరిజన గ్రామాలలోని రైతులకు పాసుబుక్కుల విషయంలో చాలా సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యలు తీర్చడానికి ధరణి కమిటీని వేశామని, కమిటీ ద్వారా రిపోర్టు రాగానే భూ సమస్య అనేది పరిష్కారం చేస్తామని, భద్రాచలంలోని గోదావరి కరకట్టను పెంచడానికి కృషి చేస్తామని, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు ఫారెస్టు డిపార్టుమెంట్ వారు ఆటంకం కలిగించకూడదని, గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసే టీచర్‌లకు ఆయాలకు పెండింగ్ వేతనాలు త్వరలో అందేవిధంగా చర్యలు తీసుకుంటామని, మహిళా సంఘాల గ్రూపులకు వడ్డీ లేని రుణాలు అందించి సంఘాలు బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గిరిజన గ్రామాలలో ఉన్న ప్రజాప్రతినిధులు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ జిల్లా అధికారుల సమన్వయంతో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కలిసికట్టుగా సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. మ్యాక్స్ సంస్థ ద్వారా అన్ని రకాల వసతులు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళిక నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులకు జీవనోపాధి పెంపొందించుకొని జీవించడానికి ఐటిడిఏ ద్వారా వృత్తి శిక్షణలు ఇప్పించడంతో పాటు మ్యాక్స్ సంస్థ ద్వారా వారికి అన్ని రకాల వసతులు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఖమ్మం జిల్లా ఇంచార్జ్ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన ఐటిడిఏ పాలకవర్గ సమావేశానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పై చదువులు చదవలేక డిగ్రీ, ఇంటర్, 10వ తరగతి వరకు చదువుకున్న గిరిజన యువతి, యువకులు శిక్షణ తీసుకుని వారి కుటుంబాలను



పోషించడానికి జిల్లా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, ఐటీడీఏ, వైటీసీ ద్వారా వివిధ రకాల శిక్షణలో ఇవ్వడం చాలా సంతోషమని దానిలో ముఖ్యమైనది న్యాక్ సంస్థ ద్వారా నిష్ణాతులైన ఫ్యాకల్టీలచే ప్రత్యేక శిక్షణలు ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని అన్నారు. దీనిలో భాగంగా భద్రాచలం, మధిర, కొత్తగూడెం, ఖమ్మం, ఇల్లందు మండలాలలో యువతకు శిక్షణ ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించాలని ఆయన అన్నారు. అలాగే 1975వ సంవత్సరంలో గిరిజనుల అభివృద్ధి కొరకు ఐటిడిఏలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా పోడు భూముల పట్టాలు, రైతులబంధు, రైతు భరోసా గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పించి గిరిజనుల అభివృద్ధికి పాటుపడాలని, అలాగే జిల్లా అభివృద్ధి కొరకు త్వరలో నిధులు మంజూరు చేస్తామని ఆ నిధులతో గిరిజన గ్రామాల అభివృద్ధితో పాటు నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని, ఆ దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని అందుకు శాసనసభ్యులు సమన్వయంతో గిరిజనులు కొరకు గిరిజన గ్రామాలలో పోడు భూముల సమస్య గిరిజన రైతులకు సబ్సిడీపై కరెంటు బోర్లు, రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆదిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు.

### గిరిజన సంక్షేమానికి సేవ చేసే అవకాశం కల్పించడం శుభసూచికం

గిరిజన సంక్షేమానికి గిరిజనుల అభివృద్ధికి చాలా రోజులుగా సేవ చేసే అవకాశం ప్రజాప్రతినిధులకు, అధికారులకు కల్పించడం చాలా శుభసూచకమని ఆ దిశగా మనం గిరిజన కుటుంబాల సంక్షేమానికి పాటుపడాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో త్రాగునీరు, కరెంటు, రోడ్డు సౌకర్యం, గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యత గల విద్య అందిస్తే గిరిజన కుటుంబాలు అభివృద్ధిలోకి వస్తాయని ఆ దిశగా అధికారులు చాలా కష్టపడి పనిచేసి గిరిజనుల మెప్పు పొందినప్పుడే మీరు చేసే పనికి సంతృప్తికరంగా ఉంటుందని ఆయన అన్నారు. కొండరెడ్ల కుటుంబాలు నివసింప ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రస్తుతం అశ్వారావుపేట మండలంలో పూసుకుంట గోగులపూడి గ్రామాలలో అధిక శాతం కొండరెడ్ల కుటుంబాలు ఉన్నాయని, ఆ కుటుంబాలపై ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పిస్తే సమస్య అనేది చాలా వరకు తీరిపోతుందని, అలాగే గిరిజన విద్యార్థిని, విద్యార్థుల కొరకు రెసిడెన్షియల్ పాఠశాలలో, ఆశ్రమ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తే విద్య అనేది అభివృద్ధి చెందుతుందని అందుకు నియోజకవర్గాల వారీగా శాసనసభ్యులు మీ పరిధిలోని గ్రామాల ముఖ్యంగా గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, గిరిజన గ్రామాలకు మౌళిక వసతులు ఫారెస్టుకు సంబంధించిన భూ సమస్యలు గిరిజన రైతుల కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సబ్సిడీ పథకాలు, ట్రైకార్ ద్వారా గిరిజన యువతీ, యువకులకు అందజేసే పథకాలు సకాలంలో అందిస్తే గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందడమ కాక భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రాకుండా వారి కుటుంబాలను పోషించుకుంటారని ఆయన అన్నారు.

### ప్రభుత్వ పథకాలు అర్హులైన గిరిజనులకు అందేలా కృషి చేస్తున్నాం

భద్రాచలం ఐటిడిఏ ద్వారా గిరిజనుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ద్వారా చేపట్టే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు అందే విధంగా కృషి చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. ఆదివాసీ గిరిజన గ్రామాలలో ముఖ్యంగా విద్యా, వైద్యం, పోడు భూముల సమస్యలు, గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. గిరిజన విద్యార్థిని, విద్యార్థుల కొరకు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 24 ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రెండు గిరిజన వసతి గృహాలు 10 గిరిజన కళాశాల వసతి గృహాలు 11 పనిచేస్తున్నాయని, గిరిజన విద్యాభివృద్ధి కొరకు అనేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. భద్రాచలం పరిధిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఒకటి, సాధారణ ఆసుపత్రి ఒకటి ఏరియా ఆసుపత్రి 2, సామాజిక ఆసుపత్రిలో 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల 38 ఆరోగ్య ఉప కేంద్రాలు 329 పల్లె దవాఖానాలు 193బస్తీ దవాఖానాలు అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్స్ నాలుగు గిరిజన నర్సింగ్ ట్రైన్ స్కూల్ ఒకటి పనిచేస్తున్నాయని, అత్యవసర వాహనాలు 108 వాహనంలో 27102 వాహనం 24 గిరిజనుల అత్యవసర సేవలు కొరకు వినియోగిస్తున్నామని అన్నారు. అలాగే ట్రైకార్ ద్వారా యూనిట్‌కు



80 శాతం సబ్సిడీపై రుణాలు అందించడం జరిగిందని, మిగిలిన యూనిట్లను త్వరగా గ్రౌండ్ చేసి దశల వారీగా వారికి కూడా రుణాలు అందించడం జరుగుతుందని, గ్రౌండింగ్ అయిన యూనిట్లకు బ్యాంకర్ సమస్య లేకుండా మండలాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి యూనిట్ సభ్యుల సమక్షంలో చర్చించి అర్హులైన ప్రతి యువకులను మండలాల వారీగా గుర్తించి వారికి వైటీసీ ద్వారా ప్రత్యేక శిక్షణలో ఇప్పించి ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, గిరిజన రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా కరెంటు మోటార్ బోరు పూర్తి స్థాయి సబ్సిడీతో వేయించడం జరుగుతుందని, అలాగే పోడు భూములకు పట్టాలు అందించడానికి ఫారెస్టు వారి సమస్య లేకుండా అర్హులైన ప్రతి గిరిజన రైతులకు పట్టాలు అందిస్తున్నామని, గిరిజనులకు మత్స్య సొసైటీలు ఏర్పాటు చేసి సబ్సిడీ ద్వారా వారికి చేపలు పట్టుకోవటానికి వాటికి సంబంధించిన సామాన్లు, మార్కెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. ఐటిడిఏ ద్వారా ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు అందించడానికి ఐటిడిఏ యూనిట్ అధికారులు శ్రద్ధ తీసుకుని అమలు చేస్తున్నారని ఆయన అన్నారు అనంతరం ట్రైకార్ ద్వారా ఎంఎస్ఎంఈ 9 పథకాలకు రూ.1.29 కోట్లు సబ్సిడీతో దానికి సంబంధించిన చెక్కును లబ్ధిదారులకు మంత్రులు అందించారు. ఐటిడిఏ పాలకవర్గ సమావేశం కార్యక్రమానికి ముఖ్యంగా గిరిజన సంక్షేమం, గిరిజన అభివృద్ధి, గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశంకు పిలవగానే విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రులకు, జడ్పీచైర్‌పర్సన్‌లకు, ఎమ్మెల్సీలకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులకు ప్రజాప్రతినిధులకు జిల్లా కలెక్టర్‌లకు, జిల్లా అధికారులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.
















# ఆర్థిక అక్షర్యాసత వారోత్సవాలు

**జిల్లా స్థాయిలో పోటీలకు ధరఖాస్తుల ఆహ్వానం**

**జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త : ఆర్థిక అక్షర్యాసత వారోత్సవాలు పురస్కరించుకుని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో పోటీలకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో వ్యాస రచన, నినాదం, పోస్టర్ అనే 3 విభాగాల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన విభాగంలో "నేను రాత్రికి మిల్లియనియర్‌గా మారితే ఆ డబ్బును ఏలా ఉపయోగిస్తాను" అనే అంశంపై 300ల పదాలతో ఇంగ్లీష్, తెలుగు, మిందీ భాషల్లో రాయవచ్చని అన్నారు. నినాదం విభాగంలో "పొదుపు, చక్రవడ్డీ యొక్క శక్తి అనే అంశంపై పోస్టర్ విభాగంలో డిజిటల్, సైబర్ పరిశుభ్రత" అనే అంశంపై చేతితో గానీ, డిజిటల్‌గా గానీ వేయవచ్చని ఆయన తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చని ఎల్డిఎం తెలిపారు. విద్యార్థి పేరు, ప్రభుత్వ లేదా ప్రైవేట్ పాఠశాల/కళాశాల పేరు, వయస్సు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ధరఖాస్తుల్లో పేర్కొనాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయిలో ఈ 3పోటీలలో విజేతలకు బహుమతి, సర్టిఫికెట్ ప్రధానంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందుతారని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే



విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 22సాయంత్రం 5గంటలలోగా జిల్లా లీడ్ బ్యాంక్ ఆఫీస్‌కి చేరే విధంగా పోస్ట్ లేదా ఈమెయిల్ (లీడ్‌బ్యాంక్ ఖమ్మం ఎడ్ దరేట్‌అప్‌యాహూ.కమ్) ద్వారా వ్యాసం, నినాదం, పోస్టర్‌లను పంపించాలని ఎల్డిఎం ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు బాధ్యతలు స్వీకరించనున్న వెంకటరెడ్డి

**- ఖమ్మం పిఆర్ఇఇ గా నియామకం**

**- ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ**

ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 18: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఖమ్మం డివిజన్ ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ కార్యనిర్వాహక ఇంజనీరుగా నియమితులైన గుర్రాల వెంకటరెడ్డి 19వ తేదీ సోమవారం పదవీబాధ్యతలు స్వీకరించనున్నారు. ఖమ్మం పిఆర్ సర్కిల్ కార్యాలయంలో టెక్నికల్ ఇఇగా పనిచేస్తున్న ఆయన్ను రెగ్యులర్ ఇఇ గా నియమించారు. 1992 మే 22వ తేదీన ఉద్యోగ బాధ్యతల్లో ఎఇ గా చేరిన నాటినుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ములకలపల్లి, పాల్వంచ, కొత్తగూడెం, ఏన్కూర్, ఖమ్మం అర్బన్ ప్రాంతాల్లో పనిచేశారు. పదోన్నతిపై 2007 డిసెంబర్ 31వ తేదీన డిఇఇ గా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 2008



వెంకటరెడ్డిని

నుండి 2011 వరకు రాజీవ్ స్వగృహ పథకం కింద విధులు నిర్వహించారు. అక్కడినుంచి చింతూరు, వైరా సబ్‌డివిజన్ పని చేస్తున్న తరుణంలో 2023 సెప్టెంబర్27వ తేదీన ఇఇ గా పదోన్నతిపై ఖమ్మం సర్కిల్ కార్యాలయంలో విధినిర్వహణలో ఉన్న వెంకటరెడ్డిని పూర్తి స్థాయి ఇఇ గా నియమించారు.

# మార్చి 3న గ్రామ గ్రామాన బైక్ ర్యాలీల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించండి

**-పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపు**

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త: భారతదేశంలో చారిత్రాత్మకంగా మూడు విప్లవ పార్టీలు ఐక్యమై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంధా)గా ఏర్పడి ఖమ్మంలో గొప్ప ప్రజా ప్రదర్శన బహిరంగ సభను వేలాదిమంది తోటి నిర్వహించడం జరుగుతుందని, ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు కదిలి వచ్చి విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బందెల వెంకయ్య అధ్యక్షతన జిల్లా స్థాయి జనరల్ బాడీ రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ప్రసంగించారు. గ్రామ గ్రామన మహిళలు ఎర్ర చీరలు, యువకులు రెడ్ టీషర్టు ధరించి, కోలాట బృందాలు, డప్పు బృందాలు వేలాది మందితో ప్రదర్శనలో కళారూపాలు ప్రదర్శించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం





ప్రధాన కార్యదర్శి వి.మనోహర్ రాజు(మిట్టి 9సిఈఓ), జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి.వై.పుల్లయ్య, ఆవుల అశోక్, జి.రామయ్య, కే.అర్జునరావు, ఏ.వెంకటరెడ్డి, ఆర్.శివలింగం వేదిక పైన ఆశీనులైయ్యారు. పార్టీ జిల్లా నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు, మలీదు నాగేశ్వరరావు, సిహెచ్.శిరోమణి, జి.లలిత, టీ.ఝాన్సీ, ఎస్కే లాల్ మియా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐఎన్‌టీయుసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త: ఐఎన్‌టీయుసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి 94వ జన్మదిన వేడుకలను ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తా సీతారాములు మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా ఐఎన్‌టీయుసీ జాతీయ అధ్యక్షులుగా కొనసాగుతూ అనేక కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించాడని రాజ్యసభ ఎంపీగా చట్టసభల్లో కార్మికుల పక్షాన మాట్లాడరని, అనేక కార్మిక అనుకూల చట్టాలను కాంగ్రెస్ అధికార కాలంలో అనేక కార్మిక చట్టాలను చేపించారని అన్నారు. నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు నరాల నరేష్, మోహన్ నాయుడు, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.విప్లవ్ కుమార్, రంగధామ్, గజ్జి సూర్యనారాయణ, బొడ్డు సైదులు, రాములు, జంగిపల్లి ప్రసాద్, ప్రభాకర్, పాషా, నరసింహారావు, ఎం.వెంకట్‌నాయుడు, మధు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.






## అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారుడు కోడి శ్రీరాములుకు విప్లవ జోహార్లు

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:



అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య సీనియర్ కళాకారులు, ప్రజావాగ్గేయ కారుడు, ఆశకవి గాయకులు కామ్రేడ్ కోడి శ్రీరాములు అకాల మృతికి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రగాఢ సంతాప సాను భూతిని, విప్లవ అంజలి ఘటిస్తుందని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యోగానందం, గద్దం లక్ష్మయ్య ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కోడి శ్రీరాములు యొక్క ఆశయలను, ఆయన యొక్క స్పిరిట్ను విప్లవ పోరాటాలలో ముందు నిలవాలని వారు కొనియాడారు. సంతాపం తెలిపిన వారిలో ఆరేంపల వెంకన్న, గుమ్మడి సంపత్, జీవన్, వేములపల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:



ఖమ్మం కార్పొరేషన్ పరిధి 5వ డివిజన్ యుపిఎస్ కాలనీ ఖానాపురం హవేలిలో గల సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయం నందు రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో సేవలాల్ మహారాజు 285వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలందరూ ఎప్పుడు ఐక్యమత్యంతో సోదర భావంతో మెలగాలని ఆశించిన వ్యక్తి సేవాలాల్ మహారాజ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, రాధాకృష్ణ, ఉమారాణి, మణికంఠ నాయక్, సూర్య నాయక్, ఎం.వీరన్న, బి.కొండల్, మల్సూర్, వినోద భాయి, లక్ష్మీబాయి, బిక్కు బాయి, లలితా బాయి తదితరులు పాల్గొన్నారు.

## ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ భద్రాచలం ఆధ్వర్యంలో యోగ శిక్షణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ భద్రాచలం సెంటర్ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 13 నుండి ఆదివారం వరకు స్థానిక చర్ల రోడ్డులో గల ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాలులో జరిగిన హ్యాపీనెస్ ప్రోగ్రామ్‌లో పలువురు ఆరోగ్య అభిలాషులు పాల్గొని, వివిధ రకాల యోగా ఆసనములతో పాటు శ్వాస క్రియ వ్యాయామలు, అతి శక్తివంతమైన సుదర్శన క్రియా అనే ప్రక్రియ నేర్చుకోవడం జరిగింది. స్థానిక ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ రఘ, వాలెంటీర్ నాగేందర్ నేతృత్వంలో సీనియర్ ఏఓఎల్ టీచర్ పి.వెంకట్ గానాము, జ్ఞానము, ధ్యానము గురించి చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, సోంపాక సీత, మునాఫ్ పాల్గొన్నారు.




# మహాజాతర మేడారానికి ప్రత్యేక బస్సులు

**-మణుగూరు సురక్షా బస్టాండ్ వద్ద జాతర స్పెషల్ బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18 :*

ప్రతి రోజు లక్షల మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతున్న తెలంగాణ ఆర్టీసీ మహాజాతర మేడారంకు ప్రత్యేక బస్సులు నడుపుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో సురక్షా బస్టాండ్ వద్ద మేడారం మహాజాతరకు ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రారంభించి మాట్లాడారు. వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మల ను దర్శించుకునేందుకు మేడారం జాతర నేపథ్యంలో ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు. ఈ నెల 25 వరకు బస్సులను నడిపించ నున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంలో భక్తుల రద్దీ అధికంగా ఉటుందన్నారు. ఇప్పటికే మహిళలు ఆర్టీసీ బస్సుల్లో మేడారంకు తరలి వెళ్తున్నారని ప్రభుత్వం మేడారంకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంలో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి మాట్లాడుతూ మణుగూరు ఆర్టీసీ డిపో నుండి మేడారం జాతరకు 30 సర్వీసులు నడపడం జరుగుతుందన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి మరో 10 బస్సు సర్వీసులు పెంచుతామన్నారు. మణుగూరు నుండి మేడారంకు పెద్దలకు రూ.210, పిల్లలకు రూ.120 టికెట్ ధర నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఆత్మీయ సమ్మేళనం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18 :*



మణుగూరు మండల కేంద్రంలోని అర్బన్ పార్కు రథం గుట్ట వెన్నల జలపాతం వద్ద శ్రీభార్గవ ఆటోమోబైల్స్ హీరో షోరూం సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు, పెద్దతు సాయంత్రం వరకు ఆటా పాటలతో సరదాగా గడిపారు. తొలుత శ్రీ భార్గవ ఆటోమోబైల్స్ యాజమాని నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆటల పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన అందరిది ఒకే కుటుంబం అని అదే శ్రీ భార్గవ ఆటోమోబైల్స్ ఫ్యామిలీ అని కొనియాడారు. ఈ సందర్భంగా షోరూం సిబ్బంది నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రమేష్, కోటేశ్వరీ, క్రాంతి, సతీష్, కృష్ణారెడ్డి, ఓం ప్రకాష్, గణేష్, శ్రీను, పూర్ణ, నరేందర్‌రెడ్డి, ప్రసాద్, ఈశ్వర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆర్టీసీ డ్రైవర్లకు ఉచిత భోజనం

**-సురక్షా బస్టాండ్‌లో భక్తులకు టెంటు, కుర్చీలు, మంచినీటి ఏర్పాటు**

**-మణుగూరు లయన్స్ క్లబ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18 :*

మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మణుగూరు సురక్షా బస్టాండ్ నుండి మహా జాతర మేడారంకు వెళ్తున్న భక్తుల సౌకర్యం కొరకు ప్రత్యేకంగా టెంటు, కుర్చీలు, మంచినీటి ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించి మాట్లాడారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్తున్న భక్తుల కొరకు బస్టాండ్‌లో సౌకర్యాలు ఏర్పాటు చేయడం పట్ల లయన్స్ క్లబ్ సభ్యులకు ప్రత్యేకంగా అభినంధనలు తెలిపారు. ఈ నెల 21, 22, 23 తేదీల్లో మణుగూరు ఆర్టీసీ ఆధ్వర్యంలో మహాజాతర మేడారంకు బస్సు సర్వీసు నడిపే ఆర్టీసీ డ్రైవర్లకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత భోజనం సౌకర్యం కల్పిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు తెలిపారు. ఆర్టీసీ డీఎం టి.స్వామి, లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ దుస్సా సమ్మయ్య, గాజుల రమేష్‌కుమార్, వన్నం కృష్ణమో హన్, తారా ప్రసాద్, అడబాల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18 :*



మణుగూరు సీఐ ఏస్ సతీష్‌కుమార్‌ను ఆదివారం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ, మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల మణుగూరు సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు, ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ వి.కృష్ణంరాజు, గాండ్ల సురేష్, ఎస్.రాములు, పాల్వంచ రాములు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా సమ్మయ్య

*మల్హర్‌రావు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ అధ్యక్షతన అంబేద్కర్ యుజవన సంఘం మండల కన్వీనర్‌గా మల్లారం గ్రామానికి చెందిన మంతెన సమ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల నాయకులు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా అంబ్కేర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్ల ప్రేమ్ సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జోగుల రాజు, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అజ్మీర సమ్మయ్య నాయక్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర మల్లేష్ పాల్గొని ఎన్నిక నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ..జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, కుల వివక్షత లేని సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అక్కపాక సమ్మయ్య, పులిగంటి రాములు, ఇందారపు ప్రభాకర్, దామెర ముత్తయ్య, శనిగరం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*




భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## పేదింటి ఆడబిడ్డకు ఆర్థికసాయం

*తరిగొప్పుల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండలకేంద్రంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన బండరాజు సోదరి వివాహానికి ఆదివారం రెయిన్‌బో యూత్ అధ్యక్షుడు అంకం రాజు, సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి కానుకగా రూ.5,016 చెక్కును అందచేశారు. ఈకార్యక్రమంలో సభ్యులు మంచినీళ్ల రాజుకుమార్, హరిప్రసాద్, రాజు, అక్తర్, తరుణ్, రాజకుమార్, మాల మహానాడు జాతీయ ప్రధానకార్యదర్శి బైరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో మేడారం బస్సుల పాయింట్ ఏర్పాటు చేయాలి



*రఘునాథపల్లి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*

మేడారం వెళ్లే భక్తుల సౌకర్యార్థం కోసం రఘునాథపల్లి బస్టాండ్‌లో పాయింట్ ఏర్పాటు చేయాలని సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు పోకల శివకుమార్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ గతంలో మేడారం వెళ్లే భక్తులకోసం మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో జనగామ డిపోకు చెందిన బస్సులను ఇక్కడే నిలిపి మేడారం తరలించేవారని గుర్తు చేశారు. రఘునాథపల్లి మండలం చాలా పెద్దమండలం అని, ఈ మండలం కింద 36గ్రామపంచాయతీలు ఉంటాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని మేడారం వెళ్లేందుకు బస్సుల సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ప్రయాణీకులకు తన సొంత ఖర్చులతో తాగునీటి సదుపాయం, నిల్వ నీడలు ఏర్పాటు చేస్తామని శివకుమార్ హామీ ఇచ్చారు. అనంతరం పలువురి నాయకులతో కలిసి జనగామ డిపో మేనేజర్ జ్యోత్స్నకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దుబ్బాక నాగేష్, మాజీ ఉపసర్పంచ్ యాదవ్, నాయకులు పోరెడ్డి రాఘవరెడ్డి, శాతవాసి రాములు, పల్లపు మురళి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసహాయం

*బచ్చన్నపేట, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*



మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాలగోని పర్శరాములు మృతిచెందగా ఆ కుటుంబానికి బచ్చన్నపేటలో ఎస్ఎస్సీ మిలీనియం బ్యాచ్ మిత్రులు సహాయనిధి తరుపున ఆ కుటుంబానికి అండగా నిలవాలని గతంలో స్నేహితులందరు కలిసి ఏర్పాటు చేసుకున్న శాశ్వత సహాయ నిధి నుంచి పరశురాములు కుమార్తె పవిత్ర పేరుమీద రూ.50వేలు పిక్స్‌డ్ డిపాజిట్‌చేసి బాండ్‌ను ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. రాబోయే రోజుల్లో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని అధ్యక్షుడు వెంకటేశ్ తెలిపారు. కార్యక్రమంలో సహాయనిధి కమిటీ అధ్యక్షులు మదూరి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి నీల కుమారస్వామి, కోశాధికారి బొమ్మెన శ్రీనివాస్, బ్యాంకు వ్యవహారాల ఇన్‌చార్జి వేముల గణేష్, ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, కార్యదర్శులు కుడికాల సతీష్, బుర్ర శ్రీనివాస్, రావుల ఉపేందర్, బొమ్మెన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసహాయం

*పాలకుర్తి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం వల్మీడి గ్రామానికి చెందిన రామరాజు యాదగిరి ఆర్‌టీసీ డ్రైవర్‌గా పనిచేస్తూ ఇటీవల జరిగిన ప్రమాదంలో హన్మకొండలో మరణించడంతో ఆ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు, మిత్రులు యాదగిరి కుటుంబానికి రూ.50వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సిద్దార్థ విద్యాలయం కరస్పాండెంట్ జక్కుల రవీందర్, వీరమల్ల బాబయ్య, దోకురు రాజయ్య, దోకురు రాములు, దోకురు సైదులు, వీరమల్ల రంజిత్, తండ మల్లయ్య, పోతుగంటి నర్సయ్య, కాసర్ల యాదగిరి, నీరటి వేణు, కొండగణేష్, కూటికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని జంతువు దాడిలో లేగదూడల మృతి

*తరిగొప్పుల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*



గుర్తు తెలియని జంతువు దాడిలో లేగదూడలు మృతిచెందిన ఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మంచినీళ్ల ప్రభాకర్, సోలిపురం గ్రామానికి చెందిన నందనబోయిన నవీన్ అనే రైతులు శనివారం రోజువారిగా బావివద్ద పనులు పూర్తిచేసుకుని పశువులను పాకలో కట్టివేసి ఉదయం పాలు పిండేందుకు వెళ్లిచూడగా లేగదూడలు అర్ధరాత్రి గుర్తుతెలియని జంతువు దాడిలో మరణించినట్లు తెలిపారు. ఇంతకుముందు కూడా మండలంలో అధికసంఖ్యలో లేగదూడలు మృతిచెందాయి. చంపేస్తున్న జంతువు హైన అని అనుమానం ఉన్నప్పటికీ ఏ ఒక్క అధికారి పట్టించుకునే పాపాన పోలేదని, చూసీ చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజాప్రనతినిధులు, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాలని రైతులు తమ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

## తెలుగు భాషయొక్క ఉన్నతి కొరకు పోరాడిన కాళోజి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*




కమ్యూనిటీ హాల్ సుబేదారిలో డార్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ ఆర్థిక సహాయంతో తెలుగు సాహిత్యంపై తెలుగు భాష యొక్క ఔన్నత్యం సదస్సును ఆదివారం షరీఫ్ ఉన్నీసా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య హాజరై మాట్లాడుతూ తెలుగు భాష ప్రాముఖ్యతను గొప్పతనాన్ని కాళోజీ తెలుగు సాహిత్యానికి చేసిన సేవను కొనియాడారు. మాతృభాషను తెలుగుభాషను మనమే రక్షించుకోవాలని తెలిపారు. పరభాష మోజులోపడి మాతృభాషను మరువకూడదని, మాతృభాష అంటే అమ్మ భాష అని తెలిపారు. డాక్టర్ కర్ర సదాశివ్ మాట్లాడుతూ తెలుగు భాషను పద్య, గద్య భాష మాండలికాలలో ఉన్న మాధుర్యాన్ని తెలిపారు. డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు జీవిత చరిత్రను, కాళోజి తెలంగాణ ఉద్యమంలో చేసిన పాత్రను తెలుగు సాహిత్యానికి ప్రజాకవిగా కాళోజీ చేసిన దానిని వివరించారు. అనిల్ చందర్‌రావు పరశురాం, కుమారస్వామి, డార్కస్ ఎన్జీవో బాధ్యులు సుధాకర్ మాట్లాడారు. సదస్సుకు పెద్దసంఖ్యలో మహిళలు, పురుషులు, విద్యార్థులు హాజరయ్యారు.

## ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసిన రంజిత్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడుగా నియమితులైన వేం నరేందర్‌రెడ్డిని కేయూ ఉద్యమ కారుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వీరమల్ల రంజిత్‌రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు.




## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే 'ప్రియదర్శిని' లక్ష్యం



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా ప్రియదర్శిని పాఠశాలలో విద్యాభోదన జరుగుతుందని ప్రిన్సిపల్ మహేందర్ అన్నారు. ఆదివారం పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్యాన్ని సాధించే విధంగా ముందుకు సాగాలని తెలిపారు. తల్లి దండ్రుల ఆశయాలను సాధించేందుకు విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని పేర్కొన్నారు. విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకమైందని పదిలో మంచి గ్రేడు పాయింట్లు సాధించేందుకు ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. పదో తరగతి పరీక్షలు కేవలం 27 రోజుల మాత్రమే ఉన్నందును సమయాన్ని వృథా చేకుయకుండా శ్రద్ధగా చదువుకోవాలని విజ్ఞప్తి చేశారు. నేటి పోటీ ప్రపంచంలో చదువులేకపోతే భవిష్యత్తు అంధకారంగా మారుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యాభ్యాసం గావించి ఉన్నత స్థానాలలో నిలిచిన పలువురు విద్యార్థులకు సంబందించిన విషయాలను ఆయన ఉదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల ఉపాన్యాసాలు ఎంతగానో ఆలోచింపచేశాయి. అనంతరం పలువురు సీనియర్ ఉపాధ్యాయులను జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## జాతీయస్థాయి కరాటేపోటీలో ప్రతిభ చూపిన జనగామ విద్యార్థులు



*జనగామ టౌన్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*

రుద్రమదేవి షాటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నాల్గవ జాతీయస్థాయి కరాటే పోటీలలో జనగామకు చెందిన విక్టరీ షాటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పథకాలు కైవసం చేసుకున్నారు. పథకాలు గెలుపొందిన విద్యార్థులలో 37మంది గోల్డ్‌మెడల్ సాధించగా ఆరు రజిత, మూడు కాంస్య పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను ఆర్గనైజర్ రవి,లక్ష్మీ సామ్రాజ్యం, విక్టరీ షాటోకాన్ కరాటే ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్‌గౌడ్, సీనియర్ కరాటే మాస్టర్స్ బాబురావు, శివకోటి, కరాటే కోచ్ ఓరుగంటి సంతోష్‌కుమార్, ఎస్ఓ రాణి, పీఈటీ మాధవి తదితరులు విద్యార్థులను అభినందించారు.

## వృద్ధాశ్రమం నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*

వృద్ధాశ్రమం నిర్వహణకై సహ భాగస్వామ్యంతో స్వచ్ఛందసేవా సంస్థల కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పరిధిలో వృద్ధుల వసతిగృహం నిర్వహణ, సేవలు అందించడానికై స్వచ్ఛంద సంస్థల సహ భాగస్వామ్యంకోసం ఆసక్తిగల, ఆర్థిక పరిపుష్టి కలిగి నిర్వహణలో 25శాతం నిధులు భరించే శక్తిగల నమోదిత స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులను పూర్తి వివరాలతో ఈనెల 20వ తేదీ వరకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంను సంప్రదించాలని తెలిపారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

మోతె,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నిధులతో ఆదివారం మండల కేంద్రంతోపాటు తుమ్మడపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.


## నూతన ఎస్ఐని సన్మానించిన మండల నాయకులు

నూతనకల్,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జుకూరి సైదులును మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి,అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి2 పన్నాల రమ మల్లారెడ్డి,కోఆప్షన్ నెంబర్ జకీర్,గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డుపెల్లి అంజయ్య, మొగుళ్ల వెంకన్న, రాజ బహదూర్‌రెడ్డి, ముత్యం ప్రసాద్, వ్యాస చంద్రశేఖర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



పెన్‌పహాడ్,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన సింగారెడ్డి పాలెం గ్రామ శివారులో ప్రధాన రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. అనంతరం గ్రామానికి చెందిన మల్లిరెడ్డి రాంరెడ్డి సూర్యాపేటకు చెందిన దుర్గయ్య టివిఎస్ వాహనంపై సూర్యాపేట వైపునకు వెళుతుండగా, సూర్యాపేటనుండి గరిడేపల్లి మండలంలోని పరెడ్డి గూడెం గ్రామానికి చెందిన సైదులు అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో ఎదురెదురుగా గ్రామ శివారులో రెండు వాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా,. మరొకరి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని 108వాహనం ద్వారా సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## పల్లె నిద్ర కార్యక్రమంలో బిజెపి నాయకులు



దమ్మపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు బిజెపి నాయకులు మండలంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో గావ్‌ఛలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాచారం గ్రామంలో జనరల్ సెక్రటరీ పాకనాటి లక్ష్మణరావు ఇంటిదగ్గర సమావేశమై గ్రామంలోని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారా నాగేశ్వరరావు, విశ్వేశ్వరరావు, బాలాజీ, తూనికపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




దమ్మపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు కోరారు. ఆదివారం దమ్మపేటలో ఏఐటియుసి అనుబంధ పంచాయతీ కార్మికుల సమావేశం గొర్రెపాటి బసవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పంచాయతీ కార్మికులకు రూ.18వేలు వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని ఇప్పుడు కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయలేదని, కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వలేదని కావున పంచాయతీ కార్మికులకు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 31 గ్రామ పంచాయతీల కార్మికులు పందేటి రాంబాబు, చెన్నారావు, సింగు, ప్రభాకర్, నాగమణి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఎ పాలక మండలి సమావేశంలో పాల్గొన్న ఎంపిపి

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

భద్రాచలం ఐటిడిఎ పాలక మండలి సమావేశంలో స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొని మండలంలోని పలు సమస్యలపై ప్రస్తావించారు. ఆదివారం బద్రాచలం ఐటిడిఎ పిఓ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్, ఐటిడిఎ పిఓల ఆధ్వర్యంలో జరిగిన పాలక మండలి సమావేశంలో పోడు భూములకు మిగిలిన పట్టాలు ఇవ్వాలని, గురుకుల పాఠశాలలు కళాశాలలకు భవనాలు కేటాయించాలని, హాస్పిటల్స్‌లో వైద్యులు, నూతన బ్రిడ్జిలు మంజూరు చేయాలని కోరారు.




## జాతీయ స్థాయిలో అథ్లెట్స్ పతకాలు సాధించారు



దమ్మపేట ఏజెన్సీ,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దమ్మపేట తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ గ్రౌండ్‌లో జరుగుతున్న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌ను కళాశాల ప్రిన్సిపల్ జాను నాయక్ ఒలింపిక్ జెండా ఊపి పరుగుపందెం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నలు మూలల నుండి క్రీడా కారులు పాల్గొనడం పట్ల అభినందించారు. రానున్న రాష్ట్ర, జాతీయ పోటీయ పోటీలో పతకాలు గెలుపొంది భద్రాద్రి జిల్లా పేరును జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని ఆకాక్షించారు. అథ్లెటిక్ కోచ్ జె. కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు కళాశాల పీడి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ బాలాజి శ్యామ్ కుమార్‌లు పాల్గొన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహిదర్ మాట్లాడుతూ జిల్లా నలు మూలల నుండి సుమారు 60 మంది అథ్లెట్లు పాల్గొన్నారని, ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల 25న హైదరాబాదులో నిర్వహించనున్న రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## ప్రగతి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నెక్కొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

నెక్కొండలోని ప్రగతి హైస్కూల్‌లో 2003-2004 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమం స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. 20 సంవత్సరాల క్రితం విద్యనభ్యాసించిన వారందరు ఒకచోట కలుసుకొని గత మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. విద్య నేర్పిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు మెండె రఘు, అనుమల రాము, కొత్త రమేష్‌రెడ్డి, బోడ మోహన్, కేదారి, రాజ్‌కుమార్, సందీప్, రవికుమార్, దేవేంద్ర, శృతి, అరుణ, ఫర్వీన్, రజిత, శ్రీలత, గౌసియా, ఉపాధ్య యులు కోదూరి అశోక్‌కుమార్, కదురు సాంబయ్య, విద్యాసాగర్, వెంకటరెడ్డి, యూసిఫ్ అలీ, కర్ణాకర్, రాము, అల్లీ పుష్ప, సంధ్యారాణి, రజిత,లు పాల్గొన్నారు.

## బాల్‌బ్యాడ్మింటన్ ఇన్విటేషన్ టోర్నమెంట్లో ద్వితీయ స్థానంలో నిలిచిన వరంగల్ యంగ్ స్టార్ జట్టు

ప్రభాతవార్త- సుబేదారి:

హైదరాబాద్‌లోని కూకట్పల్లి కెపిహెచ్‌బి కాలనీ రమ్యగ్రౌండ్స్‌లో ఆదివారం భగత్‌సింగ్ స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్‌బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో ఫైనల్లో సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ జట్టుతో యంగ్‌స్టార్ జట్టు తలపడి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్ స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్, బాల్ బ్యాడ్మింటన్ స్టేట్ సెక్రటరీ రవీందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మకూరు,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండలంలోని ఏపూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-12 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమతోపాటు పదవతరగతి వరకు చదువుకుని మరణించిన విద్యార్థులకు సంతాపం తెలిపారు.అనంతరం వారు తాము చదువుకున్న రోజులను,జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు భవిష్యత్తు గురించి సందేశం ఇస్తూ ముగించారు.ఈ కార్యక్రమంలో పి.వెంకటయ్య, వీరారెడ్డి, వెంకట రాంరెడ్డి, వెంకన్న, శ్రీనివాస్‌చారి, దయాకర్‌రావు, సైదులు,



సైదులు,జలగం సతీష్, నాగరాజు, మహేష్, శివ, పాల్గొన్నారు.

# నేడు అభయాంజనేయస్వామి ప్రతిష్ఠమహోత్సవం









**వైరా, ఫిబ్రవరి18,ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10,11 వార్డులకు చెందిన సోమవరంలో శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవములు 15వ తారీఖు నుండి ప్రారంభమయ్యాయి. సోమవారం అభయాంజనేయస్వామి నాభిశిల ముత్యాలమ్మ తదితర దేవత విగ్రహాల ప్రతిష్ట జరగనుంది. వారం నుంచి గ్రామంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటిపై అభయాంజనేయస్వామి జెండాలను ఆవిష్కరించారు. ప్రధాన రహదారి సహా అంతర్గత రహదారులను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ధ్వజస్థంభ ఊరేగింపును నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమం వివరాలను ఇంగువ ఆంజనేయశర్మ వివరిస్తూ హోమాలు చక్రబంధం వంటి పూజా కార్యక్రమాలు సాంప్రదాయ రీతిలో నిర్వహించామని తెలిపారు. ఆదివారం కృష్ణా గోదావరి గంగా తుంగభద్ర రామేశ్వరం నదుల నుండి నీరు తీసుకొని శ్రీఅభయాంజనేయస్వామి బొడ్రాయి ముత్యాలమ్మ నవగ్రహాలకు ఒంటె అన్ని నదుల నుండి నీరు తీసుకొని వచ్చి అభిషేకాలు నిర్వహించామని తెలిపారు. అన్ని నదుల నుండి మట్టి సముద్రం నుండి నీరు ఇసుకను ఏనుగు పాదం మట్టి గుర్రాల పాదం నుంచి మట్టి తీసుకొని వచ్చి అభిషేకాలు నిర్వహించామని తెలియజేశారు. అనంతరం 1000 లీటర్ల పాలతో విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించామని సాయంత్రం పూలతో అభిషేకాలు నిర్వహించామని తెలిపారు. సోమవారం ఉదయం ప్రాత:కాల పూజలతో 10గంటల నుండి విగ్రహ ప్రతిష్ట వేడుకలు ప్రారంభమవుతాయని ఆంజనేయశర్మ తెలిపారు. సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించే ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు కాగాలరరని ఆయన తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విగ్రహాలు ప్రతిష్ట రోజున 20వేల మందికి మహా అన్నప్రసాద కార్యక్రమ నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని స్వీకరించాలని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# ఐక్యతతో సమస్యల పరిష్కారం

### సేవాలాల్‌న స్ఫూర్తిని మార్గదర్శకంగా ఎంచుకోవాలి...రూప్లాతండా ఐక్యతను చాటాలి...

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు







**కారేపలి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** బజరాలు ఐక్యతతో మన సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు భవిష్యత్తులో రూప్లాతండా ఐక్యతను ప్రజలకు చూపాలని

సీఐ భూక్యా రవీందర్ లాల్‌సింగ్‌లు ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా లంబాడ ప్రజల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామ పంచాయితీ తండాలో గ్రామస్తులు సమైక్యంగా ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు గిరిజనులు ఆరాధ్య దైవమైన పాయాసాన్ని నైవేథ్యంగా అగ్నిలో సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పిఐ భూక్యా రవీందర్, ఇరిగేషన్ డిఈ భూక్యా లాల్‌సింగ్‌లతో కలిసి పలువురు మాట్లాడుతూ.... గ్రామంలోని ప్రతి ఒక్కరూ సేవాలాల్ జయంతిని ఎవైభవంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ జయంతి కోసం తండాకు చెందిన అనేక మంది ఉద్యోగస్తులు సుదూర ప్రాంతాల నుంచి సేవాలాల్ మహారాజ్ జయంతి కోసం గ్రామానికి రావడం గిరిజనుల ఐక్యతకు అద్దం పడుతుందన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ ముఖ్యంగా బోధించిన అంశం సైతం గిరిజన ఐక్యత అని అన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం వేడుకలు అద్భుతంగా జరిగాయని, భవిష్యత్తులో ఇంతకంటే అత్యున్నతంగా ఐక్యంగా జరుపుకోవాలని సూచించారు. గిరిజనులకు చైతన్యం కలిగించి, వారికి దశ, దిశను చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతను తెలియజేయడానికి సేవాలాల్ మహారాజ్ జన్మించారని తెలపారు. అనంతపురం జిల్లా రాంజీనాయక్‌తండాలో సేవాలాల్ మహారాజ్ జన్మించారని, జగదాంబ మాతనే తన మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి ఆదేశానుసారం బంజారాల సేవలో నిమగ్నమైయ్యారన్నారు. రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు బంజారాలు ఆయా రాజ్యాలకు అవసమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించే వారిని, క్రమంలో బ్రిటిష్ ముస్లీం పాలకుల మత ప్రచారంతో బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురైందని తెలిపారు. అలాంటి పరిస్థితులలో బంజారాలను మంచి మార్గంలో నడిపించడానికి సేవాలాల్ అంతరించాలని అన్నారు. సాతీ భవానీ (పస్తమాతృకల) పై పూజా విధానాలు ఆధరించే బంజారాల జాతికి ఆయనే దర్శానికుడు అని ఆయన బోధనల ద్వారా బంజారా జాతి నడుచుకుందని సూచించారు. లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చిన మహానుభావుడు సేవాలాల్ అని కొనియాడారు. సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత దేశంలోని దాదాపు 10కోట్లకు పైగా బంజారాలకు ఆరాధ్యదైవంగా ఆయన నిలిచారని, సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. అదే విధంగా ధర్మప్రచారం, ఆర్ధిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి అని అహింస మహా పాపమని, మధ్యం, ధూమపానం శాపమని హితవు పలికి తన గొప్పతనాన్ని తెలిపారు. తరతరాలుగా జాతి వివక్షకు గురౌతూ ఆర్ధిక, సామాజిక, రాజకీయ అభివృద్ధిలో వెనుకుండి ఉన్న లంబాడిలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నునావత్ వెంకన్న, భూక్యా లక్ష్మణ్, భూక్యా శ్రీను, జగ్యా, నునావత్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.




## పురోహితులకు పంచాంగాల బహుకరణ



**కారేపల్లి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** శ్రీ క్రోధి నామ సంవత్సర నూతన పంచాంగాలను కారేపల్లికి చెందిన ఇందుర్తి సురేందర్‌రెడ్డి ఆదివారం పురోహితులకు బహుకరించారు. కారేపల్లి సాయిబాబా ఆలయం నందు జరిగని కార్యక్రమంలో కారేపల్లి, కామేపల్లి, గార్ల, రఘునాథపాలెం మండలాల అర్చకులకు అందించేందుకు అర్చక సంఘం అద్యక్షుడు కొత్తలంక కైలాష్‌శర్మకు సురేందర్‌రెడ్డి ఈ పంచాంగాలను అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకటేశ్వరశర్మ, గోదావరి భువనేశ్వరి, ఈశ్వరశాస్త్రి పాల్గొన్నారు.

## సంజీవరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్‌టీయుసీ నేత



**కారేపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** కార్మిక వర్గానికి దిక్సూచి సీనియర్ ఐఎన్‌టీయుసీ కార్మిక నేత గొంగల్ల సంజీవరెడ్డికి సింగరేణి మండలం మాదారం డోలమైట్‌మైన్ ఐఎన్టీయుసీ నాయకులు డి శ్రీరాములు జన్మధిన శుభాకాంక్షలు ఆదివారం తెలిపారు. హైదరాబాద్‌లో సంజీవరెడ్డిని కలిసి 95వ సంవత్సరంకు జన్మధిన సందర్బంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా రాములు మాట్లాడుతూ.... 7దశాబ్దాలుగా తెలుగు ప్రజలకు, దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి, జాతీయ అంతర్జాతీయ స్ధాయిలో చేసిన సేవలు మరులేనివి... 2 పర్యాయాలు వరుసుగా ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రానికి ఎమ్మెల్యేగా, కార్మిక శాఖ క్యాబినేట్ మంత్రిగా, రాజ్యసభ సభ్యులుగా పని చేశారన్నారు. 1994నుండి ఐఎన్‌టీయుసీ అధ్యక్షులుగా, 2011నుండి ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కాన్ఫిడరేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నో పదువులు అలంకరించి కార్మిక వర్గానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు.

## ఎస్సైను సన్మానించిన మాజీ సర్పంచ్




**కారేపల్లి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** సింగరేని మండల ఎస్సై పుష్పాల రామారావు బదిలీపై వెలుతున్న సంరద్భంగా సూర్యతండా మాజీ సర్పంచ్ జరుకుల శాంతి హచ్చునాయక్‌లతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు శాలువాతో ఆదివారం సన్మానించి తను చేసిన సేవలను కొనియాడారు. ఎస్సై రామారావు చేసిన సేవా కార్యక్రమాలు గుర్తు చేస్తూ తన విధులను నిర్వహిస్తూ లా అండ్ ఆర్డర్‌ను కాపాడుతూ తనదైన శైలిలో పనిచేస్తూ అందరివాడుగా ప్రజల్లో తన ముద్ర వేశారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు, గిరిజనులకు, ఆదివాసీలకు, వికలాంగులకు తన వంతు సహాకారం అందజేశారన్నారు. భవిష్యత్తు ఉన్నత స్ధాయిలో పదవులు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యతండా జరపల హచ్చునాయక్, హునియానాయక్, జరపల రవి, భూక్యా సురేష్‌బాబు, గూగ్లో రాందాస్, చందాత్ లక్ష్మణ్, భరత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి ఇంట ఘనంగా రిసెప్షన్ వేడుకలు

## కల్లూరులో నలుగురు మంత్రుల సందడి
## ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు
## 70 ఎకరాల విస్తీర్ణంలో రిసెప్షన్, విందు ఏర్పాట్లు

**సత్తుపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి దంపతుల కుమారుడు లోహిత్‌రెడ్డి మరియు భవానీల రిసెప్షన్ వేడుకలు కల్లూరు మండలం, నారాయణపురం గ్రామంలో ఆదివారం అత్యంత ఘనంగా జరిగాయి. నారాయణపురం సమీపంలో 70 ఎకరాల విస్తీర్ణంలో నూతన వధూవరులు లోహిత్‌రెడ్డి, భవానీల రిసెప్షన్ వేడుకల వేధికనుభారీ సెట్టింగ్‌లతో ఏర్పాటు చేయగా, జిల్లా నలు మూలల నుండి కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి నూతన వధూవరులను జీవించారు. వీరి వివాహ వేడుకలు ఇటీవల దుబాయిలో జరుగగా, స్వగ్రామమైన నారాయణపురం గ్రామంలో నూతన వధూవరుల రిసెప్షన్ వేడుకలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు రాష్ట్ర



వెంకటేశ్వర్లు వారితో ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు , వ్యాపార, వాణిజ్య వేత్తలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**పలువురిని ఆకట్టుకున్న పాలెస్ సెట్టింగ్ :** నూతన వధూవరులు





ఉప ముఖ్యమంత్రి, ఆర్దికశాఖ మాత్యులు మల్లు భట్టు విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయశాఖ, చేనేతశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు ప్రత్యేక హెలికాప్టర్‌లో నారాయణపురం చేరుకున్నారు. అక్కడి నుండి రెసెప్షన్ వద్దకు వచ్చి నూతన వధూవరులు లోహిత్‌రెడ్డి, భవానీలను మంత్రులు ఆశీర్వదించారు. వీరితో పాటు ఎమ్మెల్యేలు సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం ఆశీనులయ్యే వేధికను దాదాపు 5 ఎకరాల విస్తీర్ణంలో పిఎస్ఆర్ పాలెస్ పేరుతో రాజ భవనం ఆకృతిలో భారీ సెట్టింగ్ ఏర్పాటు చేశారు. హిందూ సాంప్రదాయం ఉట్టి పడేలా ఆధ్యాత్మిక గోపుర నమూనాల తీర్చి దిద్దిన ఈ భారీ సెట్టింగ్ , భవనానికి ఇరు వైపులా కొండలపై నుండి జలపాతం జాలువారేలా సహజ సిద్దంగా ఉండేల మల్చుడంం విశేషం. వీటితో పాటు ప్రత్యేక స్టాల్స్, పచ్చని పూతోటలు, పౌంటెన్లు తదిరర రరకరాల వాటితో విశాల ప్రాంగణంలో చూపరులను ఆకట్టుకునే విధంగా భారీ సెట్టింగ్‌లు ఏర్పాటు చేశారు. వేడుకలకు విచ్చేసినటువంటి అతిధులకు దాదాపు 20 స్టాల్స్‌ను ఏర్పాటు చేసి ఎవరికి అసౌకర్యం కలగకుండా పది స్టాల్స్‌లో నాన్ వెజ్, నాలుగు స్టాల్స్‌లో వెజ్, విఐపీల కోసం ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వివిధ రకాల వంటకాలతో అతిధులను మైమరిపించే విధంగా పసందైన భోజనాన్ని పొంగులేటివారు పెట్టడం జరిగింది.

**300 మంది భద్రతా ఏర్పాట్లు :** రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్వగ్రామైన నారాయణ పురంలో జరిగే రిసెప్షన్‌కు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వస్తారని ముందుగానే అంచనా వేసి 300 మంది పోలీస్‌లతో భద్రత ఏర్పాటు చేశారు. ఈ బందోబస్తులో కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు, వైరా ఏసిపి రహెమాన్, ఖమ్మం ఏసీపిలు నర్సయ్య, రవిల పర్యవేక్షణలో 20 మంది సీఐలు, 30 ఎస్ఐలు, 150 కానిస్టేబుల్స్, 100 మంది హోంగార్డులు, వీరితోపాటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పెషల్ వాలంటీర్స్‌లు ఈ వేడుకల్లో భద్రత చర్యలు చేపట్టారు.

# ఈనెల 20న ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## - ధూప దీప నైవేద్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఫణికుమారశర్మ

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమరి ్పంచడానికి ఈనెల 20న నిర్వహిస్తున్న ఛలో సెక్రటేరియట్ హైద్రాబాద్ కార్య క్రమానికి వేలాదిగా దూప దీప నైవేద్య అర్చకులు తరలిరావాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఫణికుమారశర్మ కోరారు. ఆయన ఆదివారం నేరేడుచర్లలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 6,500 మంది దూప దీప నైవేద్య అర్చకులు గ్రామీణప్రాంత దేవాలయాలలో విధులు నిర్వహిస్తున్నారని చాలీచాలని గౌరవ వేతనంతో కుటుంబ జీవనం కష్టతరంగా మారిందని తెలిపారు. ప్రతినెల ఇచ్చే గౌరవ వేతనం సకాలంలతో రాక నెలల తరబడి పెండింగ్‌లో ఉండటం వల్ల దేవాలయాలలో నిత్యపూజలు చేయడానికి పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సుమారు 7నెలల నుండి నూతనంగా రాష్ట్రవ్యాప్తంగా నియమించబడిన గ్రామీణ ప్రాంత దేవాలయాలు 3,000ల మంది అర ్చకులకు ఇప్పటి వరకు వేతనాలు రాలేదని తెలిపారు. కనీస వేతనం, ఉద్యోగభద్రత, 7నెలల పెండింగ్ వేతనాలు సాధించు



కునే దిశగా ఛలో సె క్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహించి తెలంగాణ రాష్ర ్ట ప్రభుత్వానికి వినతిపత్రం అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది అర్చకులు తరలివచ్చి ఛలో సెక్రటేరియట్ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




## విద్యా వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి
## సిసి రోడ్డు,యుటిఎఫ్ కార్యాలయానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని జవహర్‌నగర్‌లో సత్తుపల్లి డివిజన్ స్థాయి యుటిఎఫ్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ఆదివారం భూమి పూజ చేశారు. మరియు గుడిపాడు రోడ్డులో రూ. 26 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా గుడిపాడు రోడ్డులో శ్రీదుర్గా,పార్వతి సహిత కాశీ విశ్వేశ్వరస్వామి యంత్ర విగ్రహ ద్వజ శిఖరం, మరియు పెద్దమ్మతల్లి, ముత్యాలమ్మ, పోతురాజు స్వామివార్ల యంత్రవిగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. రాఘమయి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జవహర్‌నగర్‌లో యుటిఎఫ్ కార్యాలయ శంకుస్థాపన ప్రదేశం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా. రాఘమయి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా విద్య,వైద్యంకోసం తాను ప్రత్యేక ప్రాధాన్యత



ఇస్తున్నట్లు ఈ సందర్భంగా ఆమె అన్నారు. నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల చదువుల విషయమై ప్రభుత్వంతో మాట్లాడటం జరిగిందని, అదే విధంగా ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలైన హాస్టల్స్‌లోని బెడ్‌లు, భోజన సదుపాయాలు ప్రతి ఒక్క విద్యార్థికి అందే దిశగా కృషి చేస్తున్నానని ఆమె అన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తుందని మొదట తల్లి,దండ్రులను, తరువాత గురువులను పూజించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. తాను నియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాలు, వసతి గృహాల పనితీరు పట్ల తాను పరిశీలించనున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యుటిఎఫ్,జిల్లా నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నక్కగూడెంలో వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం

**చింతలపాలెం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

మండలపరిధిలోని నక్కగూడెం గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలుభక్తి శ్రద్ధలతో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. ఇందుకుగాను దేవాలయ కమిటి, గ్రామస్థుల ఆధ్వర్యంలో అర్చకులు, పురోహితులు, పూజారులు శాస్రోక్తంగా ప్రత్యేక పూజలు జరిపారు. బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శ్రీనాభిశిల, శ్రీజగదాంబిక, శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్, ఆంజనేయ, జీవధ్వజఆలయ శిఖర, ముత్యాలపరమేశ్వరి, ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిష్ట కార్య క్రమం నిర్వహించిన అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్య క్రమంలో పెద్ద ఎత్తున గ్రామప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు

# ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

## -420 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):* నూతక్కి గంగాధరరావు సేవా కమిటి ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ ఉచిత మెగా వైద్య శిభిరంలో దాదాపు 420 మంది



వివిధ రకాల రోగులకు వైద్య సహాయంను వైద్యులు అందచేసారు. ఇందులో 175 మందికి డాక్టర్ కొల్లి అనుదీప్ (ఎండి జనరల్ మెడిసన్) వివిధ రకాల రోగులకు వైద్య సేవలను అందచేసారు. అలాగే, 34 మందికి చెవి,



ముక్కు, గొంతు సంభందిత సమస్యలకు ఇఎన్‌టి ఎంఎస్ డాక్టర్ గుడిపూడి రాజేష్ వైద్య సేవలను అందచేసారు. 26 మందికి గుండె సంభందిత సమస్యలకు డిఎం ఎండి డాక్టర్ పేర్ల హర్ష వైద్య సేవలను అందచేసారు. 57 మందికి ఎముకలు, కీళ్ళకు సంభందించిన సమస్యలకు ఎంఎస్ ఆర్థో డాక్టర్ డాక్టర్ మేదరమెట్ల అనీల్‌కుమార్ వైద్య సేవలను అందచేసారు. అంతేకాక, 33 మందికి జీర్ణకోశ వ్యాధులకు సంభందించిన సమస్యలను గ్యాస్ట్రో ఎంటరాలజి సర్జన్ డాక్టర్ కొల్లు హర్ష, 98 మందికి కంటి సంభందించిన సమస్యలకు నేత్ర వైద్య నిపుణులు ఎంబిబిఎస్, ఎంఎస్ డాక్టర్ నేహ మచ్చా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిభిరంలో రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నూతక్కి గంగాధరరావు సేవా కమిటి కన్వీనర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిభిరంను విజయవంత చేసిన వైద్యులకు, సహాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనీల్‌కుమార్, గ్రామీణ వైద్యులు బండి



పుష్పలత, బి.నాగేశ్వరరావు, ఎస్‌కే.మోయినుద్దీన్, తానీషా, కే.రఘు, వాలంటీర్‌లు అబ్దుల్, ఓరుగంటి నారాయణరావు, మంకెనపల్లి నర్సింహరావు, మైకు బాబు, ఏలూరి కోదండరామారావు, దండా సైదారావు, వల్లంచెట్ల భాస్కరరావు, సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కామేపల్లి, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):* కామేపల్లి మండలం పొన్నెకల్లు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగ వాతావరణంలో ఆదివారం నిర్వహించారు. 2008-2009 ఎస్ఎస్సీ బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు 15సంవత్సరాల తర్వాత ఒకే వేదిక పైకి వచ్చి ఆత్మీయ సమ్మేళనంను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా నాటి గురువులను పూర్వ విద్యార్థులు సత్కరించి వారి సేవాలను కొనియాడారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఘనంగా నిర్వహించిన ఈ సమ్మేళనం కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, దుర్గాప్రసాద్,



రంగాచారి, లక్ష్మణరావు, వెంకటరెడ్డి, వీరన్న, అజయ్‌సింగ్, విజయలక్ష్మీ, నాగమణి, వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, గింజల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## దంపతులకు ఎమ్మెల్యే దొంతి ఆశీర్వాదం

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త)*



మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో నూతన దంపతులను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త చెవ్వ వీరలక్ష్మి- యాదగిరిల ఏకైక కుమార్తె రిషిత వివాహం అనిల్‌తో ఆదివారం జరిగింది. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, దుగ్గొండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మాజీ సర్పంచ్ సిద్దెన రమేష్, కూస వెంకటరెడ్డి, కూస సుదర్శన్‌పటేల్, ఉప్పుల దేవేందర్, యూత్ అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడ మహేందర్, ఉపాధ్యక్షులు నిలిగొండ సూరయ్య, పెండ్లి రాజేందర్, మధూకర్, పెంతల రాజు, మల్లారెడ్డి, ఐలురెడ్డి, మల్లయ్య, సాయిబాబా తదితరులు ఉన్నారు.

## ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త)* పంట చేనుపై గడ్డిమందిని కొట్టిన ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ లక్ష్మణమూర్తి తెలిపారు. గ్రామానికి చెందిన శామల శాంత అనే మహిళ మొక్కజొన్న పంటను సాగు చేసిందన్నారు. ఇదే గ్రామానికి చీమల కర్ణాకర్-సతీష్‌లు అకారణంగా గడ్డిమందు పిచికారి చేశారన్నారు. దీంతో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందన్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువురి వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## అదనపు వాటర్‌ట్యాంకుతో తాగునీరందించాలి

*గార్ల, ఫిబ్రవరి18 (ప్రభాతవార్త):* మండల పరిధి ముత్తితండా గ్రామంలో వేసవిని దృష్టిలో పెట్టుకొని అదనపు వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టి తాగునీరందించాలని తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య హరినాయక్ ఆదివారం ఒక పత్రికా ప్రకటనలో సంబందిత అధికారులను కోరారు. కొట్యానాయక్ తండా గ్రామపంచాయితీ ముత్తితండాలో 120కి పైగా గిరిజన కుటుంబాలు జీవిస్తున్నారని, తాగునీటి సరఫరా సరిగాలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత4 సంవత్సరాల క్రితం మిషన్ భగీరథ పథకంలో భాగంగా 20వేల లీటర్ల సామర్థ్యంగల వాటర్ ట్యాంకు నిర్మాణం చేశారని, దీనిద్వారా అందిస్తున్న తాగునీరు గ్రామస్తులకు సరిపోక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్త చేశారు. వెంటనే సంబందిత అధికారులు స్పందించి గ్రామంలో అదనపు వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టి గిరిజనులకు, పశువులకు సరిపడ నీటిని అందించి ఆదుకోవాలని కోరారు.

## ఆచార్యశ్రీ విద్యాసాగర్ మహారాజ్‌కి జైనమతస్తుల సంతాపం

*గార్ల, ఫిబ్రవరి18 (ప్రభాతవార్త):* ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాజ్‌నందగావ్ జిల్లా డొంగర్‌ఘర్ లోని చంద్రగిరి తీర్థంలో ప్రఖ్యాత జైనధర్మకర్త ఆచార్య విద్యాసాగర్ మహరాజ్ ఆదివారం తెల్లవారు జామున కన్నుమూశారని తీర్థం ప్రకటించినందుకు మండల కేంద్రంలోని జైనమతస్తులు తమ సంతాపాన్ని ప్రకటించారు. సుమారు55 సంవత్సరాలు మునిదీక్షలో ఉంటు జైనమతాన్ని, నియమాలను చిత్తశుద్దితో అనుసరించారని వారు పేర్కొన్నారు. ఆద్యాత్మిక శుద్దికోసం స్వచ్ఛందంగా అమరణ నిరాహారదీక్ష చేసే సల్లేఖనా సాధన ద్వారా ఆయార్యశ్రీ విద్యాసాగర్ మహరాజ్ సమాధి పొందారని తెలిపారు. సంతాపం ప్రకటించిన వారిలో స్థానిక జైనమతస్తులు రావూక విమల్‌కుమార్‌జైన్, విపుల్‌జైన్, మహవీర్‌జైన్, పదంజైన్, ప్రవీణ్‌జైన్, మహేందర్‌జైన్, తదితరులున్నారు.




## అమెరికాలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

*నర్సంపేట, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ పుట్టినరోజు వేడుకలు ఎన్నారై ప, బిఆర్ఎస్ సెల్ నేత పిన్న భాస్కర్ ఆధ్వర్యంలో డెలావేర్ యూఎస్ఏ నగరంలో బిఆర్ఎస్ యుఎస్ఏ,హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి పలువురు బిఆర్ఎస్ కేసీఆర్ సపోర్టర్స్ ముందుకు వచ్చి రక్తదానం చేసి,రక్తదానం ద్వారా నలుగురికి ప్రాణదానం చేసిన వారయ్యారు. ఇంతటి రక్తదాన శిబిరాన్ని సహాయం చేసిన టెల్ మార్వా బ్లడ్ బ్యాంక్ ఆఫ్ డేలా వైర్ సంస్థ భాస్కర్ పిన్న హృదయపూర్వక ధన్యవాదాలు తెలియపరిచారు. తర్వాత అందరూ కలిసి కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ కేక్ కట్ చేసిన తర్వాత పండ్లను దానం చేశారు.

## టౌన్ సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంఎస్‌పి పార్టీ ప్రజా సంఘాల ప్రతినిధి బృందం

*నర్సంపేట, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త)*



టౌన్ సిఐ రమణమూర్తిని మర్యాదపూర్వకంగా ఎంఎస్‌పి పార్టీ ప్రజా సంఘాల ప్రతినిధి బృందం కలిశారు. నర్సంపేట టౌన్ ఆదివారం దళిత రత్న కల్లెపెల్లి ప్రణయ్ దీప్, మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు తడుగుల విజయ్, మహాజన సోషలిస్ట్ పార్టీ నర్సంపేట నియోజకవర్గం అందె రవి, డిబిఆర్‌పి జాతీయ అధ్యక్షులు జలగం రమేష్, డిబిఆర్‌పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జన్ను సాంబయ్య, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ తెలంగాణ బొజ్జ తారకం, రాష్ట్ర అధ్యక్షులు చింతం సిద్దూ మాదిగ, స్టూడెంట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు సీఐని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో పాటు శాలువాతో అభినందించారు.

## ప్రతి ఒక్కరు పొదుపు చేయడం అలవర్చుకోవాలి

*దుగ్గొండి, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త)* నెలలో సంపాదించిన సంపదనను ఒక్క రోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చని పొదుపు సంఘం అధ్యక్షురాలు శంకేషి రమాదేవి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం గాయత్రి మహిళా పొదుపు సంఘం 14వ వార్షిక మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళా సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. పాలకవర్గం గుండెకారి సుజాత, పోలోజు వీరలక్ష్మి, బాసాని రాధిక, వాణి, గణకురాలు తొగరు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# జాతరకు వెళ్లే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించండి

- రద్దీని అంచనా వేసుకొని బస్సుల ఏర్పాటుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి

- కొత్తగూడెం బస్టాండ్‌లో మేడారం జాతర బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే



కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:



మేడారం జాతరకు వెళ్లే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ రవాణా వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకాన్ని కలిగించాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం బస్టాండ్‌లో మేడారం జాతరకు రవాణా సౌకర్యం కల్పించే ప్రత్యేక బస్సులను ఆదివారం కూనంనేని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి సేవా శిబిరాన్ని ప్రారంభించారు. జాతరకు 140 బస్సులు ఏర్పాటు చేసినప్పటికీ భక్తుల రద్దీ పరిగణలోకి తీసుకొని స్థానికంగా ఉండే ప్రైవేట్ బస్సులను అద్దె ప్రాతిపదికన వినియోగించుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రయాణ ప్రాంగణంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు విద్యుత్, నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. డిపో అధికారులతో పాటు, సిబ్బంది వారం రోజుల పాటు నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందించాలని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకంలోని మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మేడారం జాతరకు ప్రత్యేక బస్సులకు కూడా అమలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు, ఫోర్‌మెన్ రాంబాబు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సునిత, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## నేడు అవిశ్వాస తీర్మానంపై సమావేశం

కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిపై 22 మంది కౌన్సిలర్లు ఇటీవల అవిశ్వాస తీర్మానం కోరుతూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. మున్సిపల్ కౌన్సిలర్ బీమా శ్రీవల్లి సారధ్యంలో 22 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి ప్రతిపాదిత అవిశ్వాస తీర్మానం కాపీని కలెక్టర్‌కు అందజేసిన నేపద్యంలో సోమవారం నాడు అవిశ్వాస తీర్మానంపై సమావేశం జరగనుంది. అభివృద్ధి కార్యక్రమాలు, తమ వార్డుల్లో జరిగే కార్యక్రమాలు, నిధుల గురించి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ప్రోటోకాల్ పాటించకుండా ఏకపక్షంగా చైర్‌పర్సన్ వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ కౌన్సిలర్లు అందరూ ముకుమ్మడిగా అవిశ్వాస తీర్మానానికి పూనుకున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ మున్సిపల్ చట్టంలోని సెక్షన్ 46 ప్రకారం ఈ తీర్మానం చేశారు. ఈ మేరకు ఈ నెల 19వ తేదీన ఉదయం 11 గంటలకు కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం పరిశీలనపై సమావేశం నిర్వహించనున్నారు. ప్రతిపాదించిన 22 మంది కౌన్సిలర్లు హాజరుకావాలని ఈ మేరకు కలెక్టరేట్ నుంచి సమాచారం అందించిన నేపద్యంలో అసలు ఈ సమావేశంలో సంతకాలు చేసిన కౌన్సిలర్లు హాజరవు తారా.. లేదా.. అవిశ్వాస తీర్మానం వీగిపోతుందా అనే అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. సంతకాలు చేసిన కౌన్సిలర్లలో చాలా మంది కౌన్సిలర్లు మున్సిపల్ చైర్‌పర్సన్‌కు అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా సోమవారం జరిగే అవిశ్వాస తీర్మానంపై జరిగే సమావేశంలో సంతకాలు చేసిన వారు కోరం పూర్తి కాకపోతే సమావేశం రద్దయ్యే అవకాశం ఉంది.

## నేడు ఎమ్మెల్యే పాయం పర్యటన

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18 :

మణుగూరు మండలంలో సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మండలంలోని సమితి సింగారం గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ఏరియాలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ గ్రాంట్ ద్వారా మంజూరైన రూ.22.50లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే పాయం శంకుస్థాపన చేయనున్నట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మణుగూరు మండల ప్రజాపరిషత్ అసిస్టెంట్ ఇంజినీర్ రామారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## దేవస్థాన ఈవోకు శుభాకాంక్షలు తెలిపిన విశ్వబ్రాహ్మణులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మరలా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆదివారం పట్టణ విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ అనుగోజు నరసింహచారి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు రమాదేవిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యనిర్వహణ అధ్యక్షులు బ్రహ్మశ్రీ దార్ల బ్రహ్మనందాచార్య, గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అధ్యక్షులు అనుగోజు నాగభూషణం, సంఘం ఉపాధ్యక్షుడు భరత్, కోశాధికారి త్రివిక్రమ్, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు అనుగోజు మధు, ఉపాధ్యక్షుడు బొడ్డోజు శ్రీను, కార్యవర్గ సభ్యులు కొప్పోజు నాగార్జున,బొడ్ధోజు రాము, అరటికట్ల రాము పాల్గొన్నారు.

## మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించిన అబ్బులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన పాలక మండలి సమావేశానికి ముఖ్య అతిధులుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు హాజరు కాగా వారిని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంక శ్రీనివాసరావు (అబ్బులు) మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దుమ్ముగూడెం మండలంలో ఎన్.లక్ష్మీపురం వాగుకు కొట్టుకుపోయిన బ్రిడ్జిని వెంటనే పునఃప్రారంభించి నిర్మాణం చేపట్టాలని, అలాగే ఆఫీసు నుండి అచ్యుతాపురం వెళ్ళే రోడ్డు, గిరిజన గ్రామాలు అభివృద్ధి చేయాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు అబ్బులు వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రులు సమస్యల పరిష్కార దిశగా కృషిచేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు కుంజా శ్రీనివాసరావు, కోడి చంటిబాబు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హిడ్మా ఇలాకా పువ్వర్తిలో బేష్ క్యాంపు

-నల్లబై ఏళ్ల తర్వాత ఎగిరిన జాతీయ జెండా

-హిడ్మా తల్లితో మాట్లాడిన సుక్మా ఎస్‌పి కిరణ్ చౌహన్

-భద్రతా బలగాలను చూసి అడవిబాట పట్టిన గ్రామస్తులు



చర్ల ప్రభాతవార్త:

భారతదేశంలోనే మోస్టు వాంటెడ్ మావోయిస్టు నేతగా ఉన్న మడివి హిడ్మా ఇలాకా ఛత్తీస్‌ఘఢ్‌లోని సుక్మా జిల్లా పువ్వర్తి గ్రామం.. మావోయిస్టులకు పెట్టిన కోటలా ఉన్న ఈ ప్రాంతంపై క్రమక్రమంగా భద్రతా బలగాలు పట్టు సాధిస్తున్నారు. అంత్యంత దండకారణ్యం అయిన ఈ ప్రాంతంలో ఒకప్పుడు పోలీసుల ఉణికే ఉండేదికాదు. తాజాగా అక్కడ బేస్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుక్మా ఎస్‌పి కిరణ్ చౌహన్ పువ్వర్తిలో నిర్మాణం అవుతున్న బేస్ క్యాంపును సందర్శించారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ గ్రామాన్ని ముందుగా చుట్టుముట్టారు. భద్రతా బలగాల రాకను గమనించిన గ్రామస్తులు యువకులు అటవిబాట పట్టారు. దీంతో భద్రతా బలగాలు వారిని నిలువరించి ఎటువంటి హామీ తలపెట్టామని గ్రామస్తులతో మాట్లాడారు. ఈ క్రమంలో పిపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర(పిఎల్‌జిఏ) నాయకత్వం వహిస్తున్న మావోయిస్టు అగ్రనేత మడివి హిడ్మా ఇంటిని పరిశీలించారు. ఎస్పీ అనంతరం హిడ్మా తల్లితో మాట్లాడారు. మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని సూచించారు. గ్రామంలో మౌళిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.



-నలబై ఏళ్ల తర్వాత ఎగిరిన జాతీయ జెండా

ఛత్తీస్‌ఘఢ్‌లో దండకారణ్యంలో నివసించే ఆదివాసీలకు స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకోని గ్రామాలు అనేకం ఉన్నాయి. అక్కడ వారు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండటం వారికి చదువుపట్ల అవగాహన లేకపోవడం ఇదే క్రమంలో దండకారణ్యంలోకి దశాబ్దాల క్రితం రంగ ప్రవేశం చేసిన మావోయిస్టులు ఆదేశాల మేరకు ఆ ప్రాంతంలో జాతీయ జెండా ఎగిరిన సందర్భాలు లేవు. సుమారు నలబై ఏళ్ల క్రితం పువ్వర్తిలో పోలీస్ క్యాంపు ఉండేదన సమాచారం. కాలక్రమేనా అది తీసివేయడం జరిగింది. తాజాగా నిర్మించిన బేస్ క్యాంపులో భద్రతా బలగాలు గ్రామస్తుల సమక్షంలో జాతీయ జెండాను ఎగురవేసి జెండా విశిష్టిత గురించి వివరించారు.

-మడివి హిడ్మా

పువ్వర్తి గ్రామానికి చెందిన మడివి హిడ్మా 1996లో బాదరన్న దళంలో చేరాడు. ఆ సమయంలో అతని వయస్సు కేవలం పదహారు సంవత్సరాలు మాత్రమే.. మావోయిస్టు ఉద్యమంలో అంచెలంచెలుగా ఎదిగిన హిడ్మా 35కు పైగా దాడుల్లో పాల్గొన్నాడు. తాడిమెట్ల దాడిలో 76 మది జవాన్లు చనిపొయారు. దీంతో హిడ్మా పేరు దేశ వ్యాప్తంగా సంచలనం అయ్యింది. బుర్కాపాల్‌లో హిడ్మా నేతృత్వంలో జరిగిన దాడిలో 24 మంది సైనికులు వీరమణం పొందారు. ఇలా ఎన్నో ఘటనలు అయిన నాయకత్వంలోనే జరిగాయి. మావోయిస్టు ఉద్యమంలో ప్రధానమైన పిఎల్‌జిఏ బలగాలను ఈయనే నాయకత్వం వహిస్తాడు. అదును చూసి పథకం వేసాడంటే ఇతని వలయంలో చిక్కుకోవాల్సిందే. యుద్ధం తంత్రంలో వ్యూహాలు రచించడంలో అందెవేసిన చెయ్యిగా చెప్పుకుంటారు. అతడిపై రూ.25లక్షల రివార్డు ఉంది. హిడ్మా నాలుగు అంచెల భద్రత నడుమ ఉంటాడని సమాచారం పోలీసులకు మోస్టు వాంటెడ్‌గా ఉన్న హిడ్మా స్వగ్రామంలో బేస్ క్యాంపు నిర్మించడం పోలీసులకు సవాల్‌గా మారింది.